సింగూరు ప్రాజెక్టుకు భారీగా వరద

వుల్కల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు సింగూరు ప్రాజెక్టు కళకళ సంతరించుకుంది. గత మూడు రోజులుగా ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులోకి వరద నీరు ఉధృతంగా చేరుకుంటోంది. మునిపల్లి మండలంలోని పలు గ్రామాల మీదుగా ప్రవహించే దబ్బవాగు రెండు మీటర్ల ఎత్తులో ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు 14911 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో నమోదు అయింది. వర్షాలు ఇలాగే కొనసాగితే గరిష్ట నీటి మట్టానికి చేరుకుంటుందని నీటి పారుదల శాఖ అధికారులు భావిస్తున్నార. సింగూరు ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 523.600 మీటర్లకు 29,917 టీఎంసీలు, ఆదివారం సాయంత్రం వరకు 529.700 మీటర్లకు 172.15 టీఎంసిల నీటటి మట్టం కల్గి ఉంది. తల్మెల ఎతత్తిపోతల పథకానికి 31 క్యూసెక్కులు హెచ్ఎండబ్ల్యుఎన్‌కు 80, మిషన్ భగీరథకు 70 క్యూసెక్కులు సరఫరా అవుతాయి. 210 క్యూసెక్కుల నీరు ఆవిరి అవుతుండగా 391 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా నమోదయింది.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

జలదిగ్బంధంలో హుస్నాబాద్

హుస్నాబాద్, సెప్టెంబరు01, ప్రభాతవార్త శనివారం సాయం త్రం నుండి ఏకదాటిగా కురుస్తున్న భారీ వర్షానికి హుస్నాబాద్ జలదిగ్బంధం అయింది.హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు సైతం నిండుకుండలా మారి పెద్ద ఎత్తున అలుగు పారేదిశకు చేరిందింది.చాలా చోట్ల పంట పొలాలు మునిగి పోయాయి.కోహెడ మండలంలోని బస్వాపూర్ మోయతుమ్మెద వాగు ఉధృక్తంగా ప్రవహిస్తూ బ్రిడి జ్జై పొంగిపొర్లుతుండడంతో సిద్దిపేట నుండి హన్మకొండకు రాకపోకలు నిలిచిపోగా, ఆర్టీసీ బస్సులు వెల్లేం దుకు పోలీసులు దారి మల్లించారు.మోయతుమ్మెద వాగు పొంగిపొరు ్లతుండడంతో అటు వైపు ఎవరూ వెల్లకుండా హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్,సిఐ కోండ్ర శ్రీనివాస్,ఎస్ఐ అభిలాష్‌లు తమ సిబ్బందితో స్టాపర్లు పెట్టి బందోబస్తు నిర వ్హిస్తుండగా హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ చెరువు సైతం భారీగా అలుగు పారే దిశకు చేరుకోవడంతో మాలపల్లి,గౌరవెల్లి,రామవరం గ్రామాలకు వెల్లే హుస్నా బాద్ ఎస్ఐ తోట మహేష్ సిబ్బంది మూసివేశారు. ఇదిలా ఉండగా వర్షాల వల్ల హుస్నాబాద్ పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సమాచారాన్ని అందిచాలని హుస్నాబాద్ మున్సిపాలిటీ కంట్రోల్ హెల్ప్‌లైన్ నంబర్ 7337347610కుఅందించాలని ఆకుల రజితవెంకన్న తెలిపారు.

అల్లాదుర్గంలో వర్షానికి కూలిన ఇల్లు

భారీ వర్షాలు భయాందోళనలో ప్రజలు

కూలిన ఇళ్లు-చెరువును తలపిస్తున్న పాఠశాల

అల్లాదుర్గం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మండల ప్రజలు భయాందోళనలతోజీవనం సాగిస్తున్నారు. భారీ వర్షాలకు ఇండ్లు నేలకూలడం, పాక్షింగా దెబ్బతినడంతో ప్రజలు అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడు తున్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో మురుగు కాలువలు నుంచి మురుగునీరు రోడ్లపైకి వాగులను తలపించేలా ప్రవహిస్తుం డటంతో అనారోగ్యానికి ఎక్కడ గురవుతామో అన్న ప్రజలు భయాం దోళన చెందుతున్నారు. మండలంలోని చిల్వర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ చెరువును తలపిస్తోంది. పాఠశాల ఆవరణలో మొత్తం వరద నీటితో నిండుకుపోయింది. మండలంలోని ముస్లాపూర్, గడిపెద్దాపూర్, సీతానగర్, రాంపూర్ తదితర ప్రభుత్వ పాఠశాలల్లో వర్షానికి పైకప్పుల ద్వార నీరు కారుతోంది. మండలంలోని పలు గ్రామాల్లో పురాతన ఇండ్లు కొన్ని కూలిపోగా మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. అల్లాదుర్గంకు చెందిన మంగలి ప్రభాకర్‌కు చెందిన ఇల్లు కూలిపోగా, కోతుల బెడదతో ఇండ్లపై దూకులాడటంతో వర్షానికి ఇండ్లు కారుతున్నాయి. ఇదిలా ఉండగా వర్షాల కొరకు వరుణ దేవుడిని వేడు కున్న రైతులకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెరువులు నిండు కుండలా మారడంతో భూగర్భ జలాలలో ఇబ్బందులు దూరం అవుతాయని రైతులు సంతో షం వ్యక్తం చేస్తున్నారు. వరి నాట్లు వేసుకున్న అన్నదాతల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. వర్షాలకు నేలకూలిన ఇండ్ల బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు వినతి చేస్తున్నారు.

మెదక్ జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

టెలీకాన్ఫరెన్‌లో ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్1 ప్రభాతవార్త:

మెదక్ నియోజకవర్గంలో శనివారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సూచించారు. ఆదివారం మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. మెదక్ పట్టణంతో పాటు నియోజకవర్గంలో శనివారం సాయంత్రం నుంచి కురుస్తున్న వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పట్టణంలో నిలిచిన వర్షపు నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అలాగే పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్లపై నిలుస్తున్న వర్షపు నీటిని వెంట వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచనలు జారీ చేశారు.

సీజనల్ వ్యాధులపై జిల్లా కలెక్టర్‌తో టెలీ కాన్ఫరెన్స్...

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నియోజకవర్గంలో ప్రభలిస్తున్న సీజనల్ వ్యాదులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌తో టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

నేడు అన్నిప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవులు

సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్1 ప్రభాతవార్త:

గడిచిన 24 గంటల్లో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవడం జరిగింది. అదేవిధంగా రానున్న 24 నుండి 48 గంటల్లో కూడా జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాం. దయచేసి పొంగిపొర్లుతున్న రోడ్లు, కల్వర్టులు, దారి మార్గాలు, బ్రిడ్జిలు, ప్రవామాలను దాటడానికి ఎవరూ ప్రయత్నం చేయవద్దు. ఏ విధమైన అత్యవసర పరిస్థితి ఉన్నా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9391942254 కు సంప్రదించాలి. అతి భారీ వర్సాలు పడే అవకాశం దృష్టిలో పెట్టుకొని మెదక్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు సోమవారం (02-09-2024) రోజున్న సెలవు ప్రకటించడం జరిగింది.

సారూ..జర గీ రోడ్డు బాగుచేయండి

అధ్వానస్థితికి చేరుకున్న చెల్లాగూడెం తోపుగొండ రోడ్డు

కంది, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు (స్కూల్ బస్సులు, ఆర్టీసి బస్సులు) తిరిగాడే రోడ్డు అధ్వానస్థితికి చేరుకోవడంతో ప్రయాణికులు పాట్లు పడుతూ నిత్యం ప్రయాణం చేయాల్సిన దయనీయ దుస్థితి నెలకొంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండలంలోని చెల్లాగూడెం నుంచి తోపుగొండకు పోయే రోడ్డు పూర్తిగా అధ్వాన దుస్థితికి చేరుకుంది. ఈ రోడ్డు గుండా నిత్యం పాఠశాలల, ఆర్టిసి బస్సులు తిరిగాడు తుంటాయి. రోడ్డు గుంతల మయంగా మారడంతో ప్రయాణీకులు, విద్యార్థులు నిత్యం పాట్లు పడుతూ ప్రయాణం కొనసాగిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కంది, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించినందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ విజయలక్ష్మి మండల ప్రజలకు సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రమైన సంగారెడ్డి నుంచి పటాన్‌చెరుకు వెళ్లే మార్గంలో కింగ్స్ దాబా ముందు విరిగిపడిపోయిన చెట్లను తహసీల్దార్, ఎంపిఓ మహేందర్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ మజార్‌లు దగ్గరుండి చెట్లను తొలగింపచేశారు. కలివేముల గ్రామంలోని వాగులను పరిశీలించారు. కాశీపూర్ గ్రామంలోని చెరువును ఇంద్రకరణ్ ఎస్ఐ, ఇరిగేషన్ ఏఈ, ఎంపిఓలతో కలిసి తహసీల్దార్ పరిశీలించారు.

మెదక్ జిల్లాలో భారీ వర్షాలు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్1 ప్రభాతవార్త:
మెదక్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. అధిక వర్షాలకు ప్రజలు ఎవరూ ఆధైర్యపడవద్దని, జిల్లా యంత్రాంగం ఎటు వంటి సంఘటనలు జరిగిన ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందన్నారు. 396 చెరువులు వర్షాల కారణంగా పూర్తి నిండాయని, విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా, ప్రజలకు ఎటువంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా పకడ్బంధీగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రెవిన్యూ, పంచాయితీ రాజన, పోలీస్, ఇరిగేషన్, హెల్త్, ఎడ్యుకేషన్, ఎలక్ట్రిసిటీ, ఆర్‌బ్యూఎస్, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఆదివారం అధిక వర్షాలపై జిల్లాలోని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, అన్ని శాఖల అధికారులకు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జరీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదవు తుందని, ప్రజలు ప్రయాణాలు మానుకో వాలని సూచించారు. పొంగే వాగులు, దాహరదారులు దాటే ప్రయత్నం చేయొద్దని సూ చించారు. శిథిలావస్థలో నివాసం ఉంటున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు. జాలర్లు చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు. అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలని ఆదేశిం చారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నారని, క్షేత్రస్థాయిలో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నా మని చెప్పారు. సంఘటనలు జరిగిన తరువాత మేల్కొనేకంటే ముందే ఆ సమస్యను గుర్తించినట్ల యితే తద్వారా పరిష్కారం సులభతరం అవుతుం దని చెప్పారు. డూప్‌సింగ్ తండా వాగుల మధ్యలో ఉందని, అధిక వర్షపాతం నమోదైతే తండా మొత్తం కట్ ఆఫ్ అయిపోతుందని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లాలో 396 చెరువులు పూర్తిగా నీటితో నిండిపో యినవని, ఏసమయం లోనైనా బ్రీచ్ అయ్యే అవకా శాలు ఉన్నాయని, ఇరిగేషన్ అధికారు లు జిల్లాలో చెరువులు మండలాల వారీగా లీస్ట్ తయారు చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేయాలని, అటు వంటి లీస్టును మండలాల్లో ఎంపీడీవో, ఎంఆర్‌వోలకు అందజేయడం జరుగుతుందని, తద్వారా చర్యలు తీసుకోవచ్చని అన్నారు. స్ట్రీమ్స్ కెనాల్స్, కాస్ వే, బ్రిడ్జెస్, రోడ్స్, కల్వర్ట్స్ ఓవర్‌ఫ్లో అయితే రెవెన్యూ, పోలీస్, పంచాయితీరాజ్ సమన్వయంతో వ్యవహరించి ప్రజలను ఎవరిని అక్కడికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల కారణంగా పురిత ఇండ్లు కూలిపోయే అవకా శం ఉన్న వాటని ముందే గుర్తించి అక్కడ నివాసం ఉంటే ప్రజలను అప్రమత్తం చేస్తూ దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ భవనాల్లో పునరా వాసం ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పిం చాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, విద్యుత్ స్తంభాలను ఎవరూ తాకకుండా లూజ్ వైర్స్‌ను ఎలక్ట్రిసిటీ అధికా రులు ముందే గుర్తించి టాంటాం చేయించి పకడ్బంధీ చర్యలు తీసుకోవాల న్నారు. మిషన్ భగీరథ అధికారులు త్రాగునీటి సరఫరా విషయంలో కలుషితం కాకుండా చూసుకో వాలని, పరిశుభ్రమైన త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. అత్యవసర సేవలకు ప్రజలకు కలెక్టరేట్‌లో 24గంటలు పనిచేసే విధంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 9391942254 కంట్రోల్ రూమ్ నెంబర్‌కు కాల్ చేయాలని తెలి పారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల తహశీల్దా ర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి గత రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఈ విషయంపై మంత్రి జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్,ఇరిగేషన్,రెవేన్యూ,పంచాయతీరాజ్‌తో పాటు తదితర అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితులు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి భయటకు రావద్దని సూచించారు.ఈ విషయంలో అధికారుల తమ విధులు సక్రమంగా నిర్వహించాలని,విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.జిల్లాలోని ప్రధాన రహదారులతో పాటు గ్రామాల రహదారులపై అధికారుల నిఘూ ఉంచాలని,నీరు ప్రవహించే దారుల నుండి ప్రజలు ఎట్టి పరిస్థితిలో వెల్లకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. పశువుల కాపరులు,మత్స్యకారులు,యువకులు ఈత,చేపల పేరిట బయటకు వెల్లవద్దన్నారు.లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజలను అధికారులు,ప్రజా ప్రతినిధులు అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.జిల్లా ప్రజలకు వర్షాల పట్ల ఎలాంటి సమస్య ఏర్పడ్డా 08457230000 టోల్ ఫ్రీ నంబర్‌కు సంప్రదించాలన్నారు.

హుస్నాబాద్‌లో....

హుస్నాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారుల్లో వర్షాలకు నీట మునిగిన దుకాన సముదాయాలతో పాటు ఇండ్లను ఆదివారం సాయంత్రం మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు రోజులు సైతం తీవ్ర వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.అత్యవసర సమయంలో తప్పితే ప్రజలు ఇండ్ల నుండి భయటకు రావద్దని సూచించారు.

వర్ష బీభత్సం

సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి :
జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటలు నిండి పొండిపోర్లుతున్నాయి.చెరువులు,కుంటలు పొంగిపోర్లుతుండడంతో రెవెన్యూ, పోలీసు, ఇతరశాఖ అధికారులు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. చెరువులు,కుంటలు పొంగిపొర్లుతుండడంతో రహదారుల రాకపోకలను నిలిపివేశారు. భారీ వర్షాల మూలంగా జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. భారీ వర్షాలతో ముందు జాగ్రత్త చర్యగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు ఈనెల 2న సెలవు ప్రకటించారు. వర్షాలతో జిల్లాలో వివిధ ప్రాంతాలల్లో పెంకుటిండ్లు కూలీపోయాయి. వాగులు ప్రవాహనిస్తున్న రోడ్లపై ముళ్లపొదలు,స్టాప్‌బోర్డులు ఏర్పాటు చేశారు. అలాగే జిల్లాలోని లోతట్లు ప్రాంతాలు పూర్తిగా జలమయం కావడంతో నివాసితనప్రాంతాల ఇండ్లలోకి వర్షపు నీరు వచ్చి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.నంగునూర్ మండలం పరిధిలోని ఖాతా వాగు పొండిపోర్లుతుండడంతో రాకపోకలను నిలిపివేశారు. దర్గాపల్లిసికిందాపూర్ వాగు రోడ్డుపై ప్రవహిస్తుండంతో స్టాపర్స్ ఏర్పాటు చేశారు. చేర్యాల తాడూరు, చిట్యాల గ్రామాల మధ్య వాగులు పొందిపోర్లుతున్నాయి. నంగునూర్ మండలం బద్దిపడగ వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో సిద్దిపేట నుంచి హుస్నాబాద్ రాకపోకలు నిలిపివేశారు. జిల్లాలోని చెరువులు,కుంటలు పొంగిపొర్లుతుండడంతోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తు చర్యలను చేపట్టి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను పరిశీలించిన : సీపీ

జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను సీపీడా॥ అనురాధ పరిశీలించారు. వాగులు,వంకలు పొంగిపొర్లుతుండడంతో ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా చర్యలు చేపట్టారు. వాగులు,వంకలు పొంగిపొర్లుతున్న రహదారులపై రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు.

బెజ్జంకిలో..

బెజ్జంకి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :
ఆదివారం మండల వ్యాప్తంగా కురిసిన కుండపోత వర్షం దాటికి మండలంలోని చెరువులు, నీటితో జలకళను సంతరించుకొని మత్తళ్లు దూకుతున్నాయి. బెజ్జంకి క్రాసింగ్ నుంచి మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన మార్గంపై ఉన్న ఈదుల వాగు బ్రిడ్జి పై నుంచి ప్రవహించడంతో మండల కేంద్రానికి రాకపోకకు అంతరాయం ఎర్పడింది. పోతారం శివారులోని గల కల్వర్టుపై నుంచి నీరు రావడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. మండలంలోని తోటపల్లి గ్రామంలో గల మిని రిజర్వాయర్ నిండు కుండను తలపిస్తూ మత్తడి దూకుతుండడంతో ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల మూలంగా పచ్చని పొలాలు పూర్తిగా నీట మునిగి చెరువులను తలపిస్తున్నాయి. మండల పరిధిలోని పెరుకబండ గ్రామానికి చెందిన కొంపెల్లి రాములు ఇంటి గోడ వర్షంన కారణంగా కూలీపోయింది. గోడ కూలీన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ప్రభుత్వ బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే భారీ వర్షాలతో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీని అనుకొని ఉన్న 80 యేండ్ల చరిత్ర కలిగిన వేప చెట్టు నెలకొరిగింది.

సంగారెడ్డిజిల్లాలో...

సంగారెడ్డిబ్యూరో సెప్టెంబరు 1 ,ప్రభాతవార్త:
ఎడతెరిపిలేకుండా కురిస్తున్న వర్షాలతో సంగారెడ్డిజిల్లాలోని గ్రామాల పరిధిలోని చెరువులు,కుంటలు నీటితో కలకలలాడుతూన్నాయి. శనివారం నుండి ప్రారంభమైన వర్షాలు ఆదివారం కూడ కొనసాగాయి. దీనితో ప్రజలు ఇండ్ల నుండి బయటకు వెళ్ళేంతుకు ముందుకు రాలేదు.అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని,జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ప్రకటించారు.వర్షాల వల్ల ఇబ్బందులు పడే ప్రజల కోసం,సంగారెడ్డిలోని కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ నెంబర్ 08455276155 ఫోన్ నెంబర్‌కు సంప్రదాంచాలని సూచించారు. సంగారెడ్డి సమీపంలోని మహబూబ్‌సాగర్ చెరువులోనికి నీరు చేరడంతో ఆలుగు పారుతుంది.కొండాపూర్ మండలం మల్కాపూర్ చెరువులోని వర్షాం నీరు చేరుతుండటంలో నీటిమట్టంపెరుగింది.సదాశివపేట మండలంలోని గంగకత్వ

పొంగిపొర్లుతున్న వాగును పరిశీలిస్తున్న సీపీ డా॥అనురాధ

పొంగి పొర్లుతున్న కూడవేళ్లి వాగు

కాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. సంగారెడ్డిజిల్లాలోని మంజీర నదిపరివాహక గ్రామాల ప్రజలను,అధికారులు ఆప్రమత్తం చేస్తూన్నారు.మరోరెండు రోజులు వార్షలు కురుస్తామని,అధికారులు తెలుపుతూ జాగ్రత్తలు పాటించాలని చూచిస్తున్నారు.

వర్షాలకు కూలిన ఇల్లులను పరిశీలించిన ఆర్డీవో

శివ్వంపేట,సెప్టెంబర్ 01 (ప్రభాత వార్త) గత మూడు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయని ప్రజలకు అధికారులు అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకోని అందుబాటులో ఉండలని నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన శివ్వంపేటలో వర్షానికి కూలిన కోవ్వూరి మల్లయ్య ఇంటిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాన కాలం దృష్టిలో ఉంచుకోని పురాతమైన చితిలవస్థలో ఉన్న ఇండ్లలో ఎవరు ఉండకుదని కురుస్తున్న భారీ వర్షాలకు ఇల్లులు కూలిపోయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు ఎప్పటీకప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజలకు సూచనలు చేయలని ఆయన అన్నారు.కారెంటు ఫొను ఎవరు చేతులతో ముట్టుకోవద్దని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపతహసిల్దార్ షఫియొద్దీన్,ఆర్ఐ కిషన్,గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

పొంగి పొర్లుతున్న కూడవెళ్లి వాగు

నీటి ప్రవాహం ఉన్న ప్రదేశంలో పోలీస్ బందోబస్తు

దుబ్బాక, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త: భారీ వర్షాలు కూరుస్తున క్రమంలో ప్రజల క్షేమం కోసం సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని ఉన్న కూడవేళ్లివాగులో నీటి ప్రవాహం తీవ్రంగా ఉండడంతో భూంపల్లి ఎస్ఐ హరీష్ వరద అధికంగా ప్రవహించే ప్రదేశాల్లో పోలీస్ బందోబస్తు నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు అధికంగా కురుస్తునందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వరద ప్రవాహం అధికంగా ఉన్న ప్రదేశాలకు ప్రజలు వెల్లవద్దని హెచ్చరించారు. శిధిల వ్యవస్తలో ఉన్న ఇండ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్ళాని కోరారు. భారీ వర్షాల వలన ఎదైన సమస్య వస్తే వెంటనే 100కి సమాచారం అందించి తగిన సహాయం పోందాలని తెలిపారు.

వర్షానికి కూలిన ఇల్లును పరిశీలిస్తున్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

విలేఖరులతో మాట్లాడుతున్న మాజీ ఎంపి బిబి పాటిల్

స్మార్ట్ సిటీతో యువతకు ఉద్యోగ అవకాశాలు

మాజీ ఎంపి బిబి పాటిల్

జహీరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: జహీరాబాద్‌లో ఏర్పాటు కానున్న స్మార్ట్ సిటీతో యువతు ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని మాజీ ఎంపి బిబి పాటిల్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం ముందు బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోది చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఆదివారం పట్టణంలోని సిద్ది హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బిబి పాటిల్ మాట్లాడుతూ దేశంలో 12 కొత్త పారిశ్రామిక స్మార్ట్ సిటీలతో తెలంగాణలోని జహీరాబాద్ పట్టణానికి స్మార్ట్ మంజూరు చేస్తూ ప్రధాన మంత్రి నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. 2361 కోట్లతో ఏర్పడే స్మార్ట్ సిటీతో 1లక్ష 74వేల మందికి ఉపాధి లభించడంతో పాటు 10వేల కోట్ల పెట్టుబడులు వస్తాయన్నారు. జహీరాబాద్‌కు స్మార్ట్ సిటీని మంజూరు చేసిన ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయం మంత్రి బండి సంజయ్‌కుమార్‌లకు బిబి పాటిల్ నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండలాల నాయకులు అంజిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నౌబాద్ జగన్నాథ్, విజేందర్‌రెడ్డి, అనిత పాటిల్, విజయ్‌మోహన్‌రెడ్డి, నరసంహారెడ్డి, రాములు, అరుణ కౌలాస్, ప్రవీణ్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, గొల్ల భాస్కర్, సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, విశ్వనాథ్ స్వామి, వైద్యనాథ్, ఓంకార్ యాదవ్, శ్రీకాంత్, బంటు విశ్వనథ్, ఎంజి దుర్గయ్య, సోమ అనిల్, నరేష్‌పాటిల్, శంకర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, పూల సంతోష్, శ్రీనివాస్‌రెడ్డి, బస్వరాజ్, సురేష్, పూల సంతోష్, పాలింకర్ సంతోష్, గంగు వార్ మల్లేష్, రాఘవేందర్ నాయక్,వెంకట్, సంగారెడ్డి, రమేష్‌రెడ్డి, సుభాష్‌పాటిల్, యశ్వంత్ రావు పాటిల్, సిద్దయ్యస్వామి, మల్లికార్జున్ పాటిల్, శోభరాణి, మంజుల కౌలాస్, జ్యోతి, రమాదేవి, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు ప్ర

జిహెచ్ఎంసిపరిధిలో అంతా అప్రమత్తం

రాజ్‌భవన్ రోడ్డులో వాటర్ హార్వెస్టింగ్ పనులు పరిశీలన... కమిషనర్ అమ్రపాలి

పంజగుట్ట, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):
భారీ వర్షాలకు తలెత్తే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి జీహెచ్ఎంసీ సిద్ధంగా ఉందని, తమ సిబ్బంది అన్ని జాగ్రత్తలు తీసుకుని ముందు కెళుతున్నారని గ్రేటర్ కమిషనర్ అమ్రపాలి తెలిపారు. ఆదివారం రాజ్‌భవన్ రోడ్డులోని లేక్‌వ్యూ అతిథిగృహంవద్ద జీహెచ్ఎంసీ నిర్మిస్తున్న రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పంప్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఈ సంవత్సరం 141 చోట్ల వాటర్ లాగింగ్ ఉంటే వచ్చే సంవత్సరం నాటికి వాటిని 50కి తగ్గించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వివరించారు. వాటర్ లాగింగ్ ఉన్నచోట్ల మోటార్ల సాయంతో ఎప్పటికపుడు నీటిని తొలగించడం జరుగుతుందన్నారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయడమే కాకుండా ఫలితాలు వచ్చేవరకు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వివరించారు.నగరంలో ప్రయోగాత్మకంగా వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌లను నిర్మిస్తున్నామని, ఒక్కో సంపులో కనీసంపది లక్షల నీరు నిలిచేవిధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. వర్షం పూర్తిగా తగ్గిన తర్వాత ఆ నీటిని కాల్వలలోకి వదలడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. రానున్న నాలుగైదు వారాలలో కనీసం నాలుగు పంపులు అందుబాటులోకి వచ్చేఅవకాశం ఉందన్నారు. తరచుగా కంట్రోల్‌రూమ్‌కు ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని త్వరగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. హుస్సేన్‌సాగర్ నీటిని కిందికి వదులుతున్నామని ఆమె తెలిపారు. అంతేగాకుండా జీహెచ్ఎంసీ పరిధిలో పనిచేసే ఉద్యోగులకు శెలవులు రద్దు చేశామని, వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు నిరంతరం తమ సిబ్బంది పని చేస్తారని వివరించారు. ఎవరికి ఏ సహాయం కావాలన్నా కంట్రోల్ రూమ్‌కు సంప్రదిస్తే తమ సిబ్బంది హాజరై తక్షణమే సమస్య పరిష్కారన అయ్యేవిధంగా చూస్తారని కమిషనర్ వెల్లడించారు.

నవరసభరితం శాస్త్రీయ నృత్యవిన్యాసం

రవీంద్రభారతి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :
భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వశాఖ, శంకరానంద కళాక్షేత్రం,తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక జాతీయ కళామందిరం రవీంద్రభారతి ప్రధాన వేదికలో అన్నమాచార్య కవితా సౌందర్యంపై భారతదేశంలోని అయిదుగురు ప్రముఖ నర్తకీమణులు, నాట్య గురువులు ఆనందశంకర్‌జయంత్, అనుపమ కైలాష్, దీపికారెడ్డి, దోపికావర్మ, వైభవ్ అరేకర్‌లు తామ్రపాత్రలైవ్‌ను భరతనాట్యం, కూచిపూడి, మోహిని ఘట్టం శైలిలో ప్రత్యేక శాస్త్రీయ నృత్యప్రదర్శన నవరసభరితంగా కావించి విచ్చేసిన అశేషప్రేక్షకులను ఆకట్టుకొని మంత్రముగ్ధులను చేశారు.

ముందుగా నాట్యాచారిణులు అన్నమయ్యకు శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం వైభవ్ అరకర్ కృష్ణుడి పాత్ర లో మధురకువెళ్లే ఒక రాజనీతిజ్ఞుడిగా నటించగా; గోపికావర్మ మోహినీఘట్టం నృత్యశైలిలో రాధగా అద్భుతంగా తనపాత్రను పోషించారు. కృష్ణుడితో గడిపిన మధురక్షణాలను, అరుదైన సంస్కృత సంకీర్తనతో రాధ జ్ఞాపకాలను, భావాలను కనులకింపుగా ప్రదర్శించారు. శ్రీవేంకటేశ్వరస్వామిని కీర్తిస్తూ దీపికా రెడ్డి కూచిపూడి ప్రత్యేకశైలిలో అన్నమయ్య కీర్తనను ఆవిష్కరించగా అనుపమ కైలాష్ అలమేలు మంగ పాత్రను ధరించారు.

భర్తకోసం విరహంగా ఎదురు చూస్తున్న ఆమె అద్భుత హావభావ అభినయంతో భావోద్వేగాలను ప్రదర్శించి ప్రేక్షకులను దేవి అంత రంగ చింతనలోకి తీసుకెళ్లారు. ఆనంద శంకర జయంత్ భరతనాట్యశైలిలో అలమేలుమంగ,వేంకటేశ్వరుల సమాగమాన్ని వర్ణించే సంకీర్తనతో ఆహూ తులను మైమరపించారు.

తనశైలి, సున్నిత అభిన యంతో ఈ దివ్యజంటను సాక్షాత్కరింప జేయ డంతో ప్రేక్షకుల హర్షద్వానాలు, ప్రశంసా పూర్వక చప్పట్లు మిన్నంటాయి.చివరిగా తెలం గాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ నాట్య మణులను ఎంత గానో కొనియాడుతూ ఘనంగా సత్కరించారు.

ఎడతెరిపి లేని వర్షం...స్తంభించిన జనజీవనం

హైదరాబాద్, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:
హైదరాబాద్‌లో వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తుంది. నగరంలోని అనేక ప్రాంతాల్లో జోరుగా వర్షాలు పడుతున్నాయి. శనివారం ఉదయం నుంచి ఆగకుండా వర్షం పడుతుంది. దీంతోనగరంలోని పలుకాలనీల్లోకి వరద నీరు వచ్చి చేరింది. అలాగే రోడ్లన్నీ జలమయం కావడంతో ఆఫీసులకు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు.సికింద్రాబాద్, బోయినల్లి, అల్వాల్, తిరుమలగిరి, చిలుకలగూడ, మారేడ్‌పల్లి, ప్యాట్నీ, పార్యడైజ్, బేగంపేట్,బొల్లారం, జవహర్‌నగర్, బంజారా హిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట ఖైరతాబాద్, అమీర్ పేట్, ఎస్ఆర్‌నగర్, కూకట్‌పల్లి, కొండాపూర్, కొంపల్లి హైదర్‌నగర్, అల్విన్‌కాలనీ, మెహదీపట్నం, నాంపల్లి, మలక్‌పేట్, దిల్‌షుఖ్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, బిఎన్‌రెడ్డి, ఉప్పల్, ఈసిఎల్, సరూర్ నగర్, సైదాబాద్, చంపాపేట్, మలక్‌పేట్‌లలో భారీ వర్షం పడింది. అలాగే జంటజలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్‌సాగర్‌కు భారీగా వర్షపునీరు వచ్చి చేరుతుంది. మూసినదికి వరద పోటెత్తింది. మూసారం బాగ్ బ్రిడ్జి తాకుతూ వరదనీరు ప్రవహిస్తుంది. హుస్సేన్ సాగర్‌లోకి పెద్దఎత్తున వరదనీరు వచ్చి చేరుతుండటంతో అధికారులు గేట్లుఎత్తినీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వరద పరిస్థితిపై జిహెచ్ఎంసి, మున్సిపల్ సిబ్బం దిని అప్రమత్తం చేశారు. ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని కమిషనర్ అమ్రపాలి సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఫిర్యాదులు స్వీకరించేందుకు టోల్‌ఫ్రీనంబర్లు ఏర్పాటు చేశారు.

59 పునరావాస కేంద్రాలు..
భారీ వర్షసూచనలో హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అధికారులు అప్రమత్తం చేశారు. జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ , వాటర్‌వర్క్స్ ,డిఆర్ఎఫ్ ,ఎన్డీఆర్ఎఫ్ బృందాలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్లు ప్రాంతాల వారికోసం హైదరాబాద్‌లో 59 పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని మేయర్‌గద్వాల్ విజయలక్ష్మీ జిహెచ్ఎంసి అధికారులను కోరారు.

నేడు విద్యాసంస్థలకు సెలవు : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందున వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు,రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు సోమవారం సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఓప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు విధిగా ఈఆదేశాలను పాటించాలని కలెక్టర్ సూచించారు. భారీ వార్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు.

అడ్డగుట్ట ప్రాంతాల్లో నేలకొరిగిన భారీ వృక్షాలు

భారీ వర్షాలకు నేలకొరిగిన వృక్షాలు

కంటోన్మెంట్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో సికింద్రాబాద్,కంటోన్మెంట్ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాలు జలమయమైయ్యాయి. భారీ వర్షాలతో అనేక చోట్ల చెట్లు ప్రధాన రోడ్లకు అడ్డంగా కూలడంతో రాకపోకలకు అంతరాయం కలగడంతో పాటు వాహనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. కంటోన్మెంట్ బోయిన్‌పల్లి జయనగర్‌లో భారీ వక్షం నేలకొరగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి వెంటనే బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ దృష్టికి తెచ్చారు. సిబ్బంది రంగంలోకి దిగి రోడ్డుకు అడ్డంగా ఉన్న కూలిన చెట్లను తొలగించారు. అదే విధంగా మారేడ్‌పల్లి మల్టీపర్‌పస్ ఫంక్షన్ హాల్ ఎదురుగా, అడ్డగుట్ట ప్రధాన రోడ్డు మార్గంలో భారీ వృక్షాలు కూలడంతో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్లు సుభాష్‌రావ్, సమ్మయ్యలు అప్రమత్తమై డిఆర్.ఎఫ్ టీమ్‌ల సహాయంతో చర్యలు చేపట్టారు.

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో...

గండిమైసమ్మ-మియాపూర్ రోడ్డుపై పడిన చెట్లను తొలగిస్తున్న దృశ్యం

దుండిగల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: ఎడతెరిపి లేకుండా వర్షం పడుతుండడంతో దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు రహదారులపై చెట్లు, కొమ్ములు విరిగిపడ్డాయి. దీంతో తీవ్ర విద్యుత్ అంతరాయం, ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల రహదారులపై వరద నిల్వ నిలిచిపోయింది. తెల్లవారుజాము నుండే మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణరావు తన సిబ్బందితో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. విద్యుత్, పోలీస్ విభాగాలను సమన్వయం పరుస్తూ రహదారులపై నిలిచిపోయిన వరద నీటిని దారి మళ్ళించారు. రహదారులపై విరిగిన పడిన చెట్లు, కొమ్మలను తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు. ఏఈ సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్‌శాఖ సిబ్బంది తెగిపడిన విద్యుత్ తీగలు, జంపర్లు, తదితర మరమ్మత్తులలో నిమగ్నమైయ్యారు. కాగా మల్లంపేట కత్వ చెరువు నాలాను పూరుకుపోవడంతో వరద నీరు బయటకు పోటెత్తింది. విషయం తెలుసుకున్న కమీషనర్ భారీ ప్రొక్లెయినర్ సహాయంతో వరద నీరు నేరుగా చెరువులోకి చేరే విధంగా నాలాను పునరుద్ధరించారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మరో రెండు రోజులు వర్షాలు ఉన్నట్లు వాతావరణశాఖ పేర్కొంటున్న నేపథ్యంలో మున్సిపల్‌వాసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరంమైతే తప్ప బయటకు రావద్దన్నారు. ఆయా ప్రాంతాల్లో సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. తమ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటారన్నారు.
భారీ వర్షాల కారణంగా బాచుపల్లి నుంచి గండి మైసమ్మ రహదారిపై నిలిచిన

మణికొండ పంచవటి కాలనీలో...

నార్సింగి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : శని, ఆది రెండు రోజులు కురిసిన భారీ వర్షాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నాలాలు, మ్యాన్‌హోళ్లు పొంగి పొర్లాయి. రోడ్లన్నీ రహదారులుగా మారాయి. పలు కాలనీల్లో రోడ్డుపైనే చెట్లు కూలిపోయాయి. కరెంటు వైర్లు తెగిపడ్డాయి. మణికొండ పంచవటి కాలనీలో చెట్ల వైర్లకు కరెంటు వైర్లు తగిలి పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. అదృష్టవశాత్తు అటుగా ఎవరూ వెళ్లకపోవడంతో ప్రాణనష్టం జరుగలేదు. మరద నీరు వెళ్లేందుకు అక్కడక్కడ మ్యాన్‌హోళ్లు తెరిచిన శానిటేషన్ సిబ్బంది నీరంతా వెళ్లిపోయేంత వరకు అక్కడే ఉండి ప్రమాదాలు జరుగకుండా వర్షంలోనే విధులు నిర్వహించి, ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇళ్ల నుంచి ప్రజలు బయటకు రావడానికి భయపడిపోయారు. అక్కడక్కడా కొంత మంది నిత్యవసర సరుకుల కోసం రోడ్లపైకి వచ్చినా పూర్తి జాగ్రత్తలు పాటిస్తూ ఇళ్లకు చేరుకున్నారు. గండిపేట మండలంలోని బండ్లగూడ, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీలకు చెందిన కమీషనర్లు శరత్‌చంద్ర, కృష్ణమోహన్‌రెడ్డి, ప్రదీప్ కుమార్‌లు తమ సిబ్బందిని అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు వరద నీటి పరిస్థితిని సమీక్షించారు. పలు ప్రాంతాలలో శిథిలావస్థకు చేరుకున్న గోడలను తొలగించారు. ఆదివారం సాయంత్రం వర్షం కొంతతెరపి ఇవ్వడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అల్పపీడన ప్రభావంతో ఇంకావర్షాలు కురుస్తాయని ప్రసార సాధనాల్లో హెచ్చరికలు వస్తుండడంతో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించారు. వర్షాల కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు కానీ, ప్రజలు కొంత అసౌకర్యాలకు గురయ్యారు.

హుస్సేన్‌సాగర్‌లో దిగువకు పారుతున్న వరద నీరు

నిండు కుండలా హుస్సేన్‌సాగర్

నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల

మూసి పరివాహన ప్రాంత ప్రజలను అలెర్ట్ చేసిన యంత్రాంగం

హైదరాబాద్, సెప్టెంబరు 1,ప్రభాతవార్త: కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో హుస్సేన్‌సాగర్‌లోకి భారీగా వరదనీరు వచ్చిచేరింది. దీంతో హుస్సేన్‌సాగర్ నిండుకుండలా మారింది. బుల్కపూర్, కూకట్‌పల్లి ,బంజారా,పికెట్ నాలాల నుంచి పెద్దఎత్తున వరదనీరు వస్తుండటంతో నీటిమట్టం పెరిగి హుస్సేన్‌సాగర్‌లో నీటిమట్టం అంతకంతకూ పెరుగుతుంది. దాదాపు ఎఫ్‌టిఎల్‌కు చేరుకోవడంతో అధికారులు నాలుగుగేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. హుస్సేన్‌సాగర్‌లో వరదనీరు పరిస్థితిని జిహెచ్ఎంసి అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ కూడా హుస్సేన్‌సాగర్‌లో నీటిమట్టంపై ఎప్పటికప్పుడు అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. సాగర్ నుంచి నీరును విడుదల చేయడంతో దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. 24గంటలపాటు నీటివనరులపై నిఘా పెట్టాలని దానకిశోర్ సూచించారు. చెరువుల పరిధిలో ఉన్నలోతట్టు ప్రాంతాలు ముంపుకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఫిలింనగర్‌లో అగ్ని ప్రమాదం

సకాలంలో మంటలు ఆర్పడంతో తప్పిన పెను ప్రమాదం..

వంజగుట్ట, సెప్టెంబరు 1 (ప్రభాతవార్త): ఫిలింనగర్‌లో ఆదివారం వేకువ జామున ఓ ఫ్లాట్లలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం ఫిలింనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఫిలింనగర్ రోడ్డునంబర్2 ఓ అపార్ట్‌మెంట్‌లో ఆదివారం వేకువజామున మంటలు రావడాన్ని స్థానికులు గుర్తించారు. పెద్ద ఎత్తున పొగలు వస్తుండడంతో ఏం జరుగుతుందో అర్థంకాక స్థానికులు పోలీసులకు, ఫైర్‌సిబ్బందికి సమాచారం అందించారు. ఇంత జరుగుతున్నా అపార్ట్‌మెంట్‌లో వేరే రూంలో నిద్రిస్తున్న వారికి ఈ విషయం తెలియలేదు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. కానీ అప్పటికే రూమ్ మొత్తం దగ్గమైపోయింది. మంటలు రేగిన సమయంలో ఇంట్లోవారు పక్కరూంలో నిద్రిస్తుండడంతో పెను ప్రమాదం తప్పిందని ఫైర్ సిబ్బంది తెలిపారు. ఇంట్లో విలువైన వస్తువులు దగ్దమైనట్లు యజమాని రామకృష్ణ ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు స్థానికులు వెంటనే విషయం తెలుసుకుని వెంటనే ఫైర్ సిబ్బందికి ఫోన్ చేయడం, ఫైర్ సిబ్బంది సమయానికి వచ్చి మంటలను ఆర్పేయడంతో మంటలు పూర్తిగా పక్క ఫ్లాట్లకు అంటుకోలేదని, లేకుండా పెద్ద ఎత్తున ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు తెలిపారు. వేకువ జామున సంఘటన జరగడంతో ఇళ్ళలో నిద్రిస్తున్న వారు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. ఓ వైపు జోరు వాన మరోవైపు దట్టమైన పొగ రావడంతో ఏం జరుగుతుందో అర్థంకాక నివాశితులు భయకంపితులయ్యారు. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనే విషయమై అధికారులు ఆరా తీస్తున్నారు.

ముగిసిన హరికథ మహోత్సవాలు

హైదరాబాద్, సెప్టెంబరు 1,ప్రభాతవార్త: ఆదిభట్ల శ్రీకళాపీఠం ఆధ్వర్యంలో ఆదిభట్ల నారాయణదాసు 160వ జయంతి సందర్భంగా ఆదిభట్ల కళాపీఠం 13వ వార్షికోత్సవం మూడురోజులపాటు ఘనంగా నిర్వహించారు. పంజాగుట్ట టోపాస్ భవనం ప్రముఖ సినీనటి ఆదిభట్ల కళాపీఠం అధ్యక్షురాలు కరాటే కళ్యాణి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ప్రముఖ హరికథ భాగవతారిని విన్నకోట రామకుమారిని హరికథ సుధానిధి బిరుదుతో సత్కరించడం జరిగింది. ముందుగా కెవి బ్రహ్మానందం సంకీర్తన గానం చేయగా వారిని నాదసుధాకర బిరుదుతో సత్కరించడం జరిగింది. అనంతరం విన్నకోట రామకుమారి సీతా కళ్యాణం హరికథ గానం చేశారు. ఈకార్యక్రమంలో ప్రముఖ అధ్యాత్మికవేత్త రాధా మనోహర్ స్వామి, ప్రముఖ దర్శకులు బుర్ర సాయిమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

అతిథులను సన్మానిస్తున్న కరాటే కళ్యాణి తదితరులు

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా మృదుల

5న రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న మృదుల

బేగంపేట, సెప్టెంబరు 1, ప్రభాతవార్త : బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ నందవరం మృదుల జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని అందజేసే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఉన్నత విద్యాసంస్థలు,పాలిటెక్నిక్ కళాశాలల నుంచి జాతీయంగా 16మందిని ఎంపికచేసారు. వీరిలో తెలంగాణా నుంచి మృదుల ఎంపికయ్యారు. ఈ నెల 5వ తేదీన ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా మృదుల అవార్డును అందుకోనున్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన మృదులను ప్రిన్సి పాల్ డా.కె.పద్మావతి,అధ్యాపక సిబ్బంది అభినందించారు.

నేడు ఒయూ పరిధిలోని అన్ని పరీక్షలు వాయిదా

తార్నాక, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు (సోమవారం) జరుగనున్న అన్ని పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తిరిగి పరీక్షలను టైమ్ టేబుల్‌ప్రకారం ఈనెల 3నుంచి యదావిధిగా కొనసాగుతాయని చెప్పారు. వాయిదావేసిన పరీక్షల షెడ్యూల్‌ను తరువాత తెలియజేస్తామన్నారు.

వర్షాలతో రోడ్డుపై నీరు.. భారీగా ట్రాఫిక్ జాం..

కొంపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : భారీ వర్షాల కారణంగా బాచుపల్లి నుంచి గండిమైసమ్మ రహదారిపై అంగర రెస్టారెంట్ వద్ద గండి మైసమ్మ వైపు నీరు నిలిచింది. నీటి ఎద్దడి కారణంగా ట్రాఫిక్ భారీగా నిలిచిపోయి వాహనాలన్నీ రోడ్డుపైనే నిలిచిపోయాయి. నీటి ఎద్దడిని తొలగించేందుకు రోడ్డును తవ్వి వర్షపు నీటి ప్రవాహానికి కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసి ఆ పైప్‌లైన్‌ను బైరం చెరువు, బాచుపల్లికి అనుసంధానం చేసినట్లు ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ప్రశాంత్ తెలిపారు.

సింగరేణి కాలనీలో భార్యను హత్య చేసిన భర్త

సైదాబాద్. సెప్టెంబరు 1 ప్రభాతవార్త: అక్రమ సంబంధాన్ని ప్రశ్నించిందన్న కోపంతో భార్యను భర్త హత్య చేసిన సంఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నల్గొండ జిల్లా గాన్సీరామ్ తండకు చెందిన రమావత్ కిషన్(47), దస్లీ(40)లు దంపతులు. ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న కిషన్‌కు మరో మహిళతో అక్రమ సంబంధం ఉంది. శనివారం రాత్రి కిషన్ కల్లు ఇంటికి తేవడంతో దంపతులిద్దరు కలిసి కల్లు తాగారు. కల్లు తాగిన మత్తులో మార్వాడి దుకాణంలోని బంగారంతో పాటు ఇతర విషయాల గురించి ఇద్దరు గొడవ పడ్డారు. కాసేపటి తర్వాత దస్లీ నిద్రమత్తులోకి జారుకోవడంతో ఇదే అదనుగా భావించిన కిషన్ ఆమె ముఖంపై దిండును ఉంచి గట్టిగా వత్తిపట్టి ఊపిరాడకుండా చేసి హత్యకు పాల్పడ్డాడు. దస్లీ కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయకు కలిసిన బిజెపి నేత శ్రీనివాస్ తదితరులు

హర్యాన గవర్నర్‌కు కలిసిన పి.ఎల్.శ్రీనివాస్

కంటోన్మెంట్,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: బిజెపి నేత పి.ఎల్. శ్రీనివాస్ ఆదివారం హర్యా న గవర్నర్ బండారు దత్తాత్రేయను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

ఉప్పల్ ప్రధాన రహదారిలో మరోసారి కుంగిన రోడ్డు

తాత్కాలిక మరమ్మతులు : కారిడార్ వెంట ఇదే తంతు

ఉప్పల్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త : ఉప్పల్ ప్రధాన రహదారిలోని ఎలివేటెడ్ కారిడార్ నిర్మించిన రహదారిలో రోడ్డు కుంగిపోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు పలు చోట్ల కుంగిపోతుంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.ఉప్పల్ ప్రధాన రహదారిలో ఉప్పల్ నుంచి నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ రోడ్డు వెంట కారిడార్ పిల్లర్లు వేసిన సమయంలో మట్టి సరిగ్గా పూడ్చకపోవడంతో పలు చోట్ల రోడ్డు కుంగిపోతుంది. గత నెల రోజుల క్రితం ఇదే రోజుల్లో రోడ్డు కుంగి ఒక కారు అందులో పడిపోయిన విషయం తెలిసిందే. అయితే తిరిగి ఆదివారం ఉదయం కారిడార్ పిల్లర్ల పక్కన రోడ్డు కుంగిపోయింది. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టారు. డిసి అంజనేయులు ఆధ్వర్యంలో మున్సిపల్ఇంజనీర్ ఎల్.నాగేందర్ రోడ్డు వెంట మరమ్మతులు చేపట్టారు. తాత్కాలికంగా మట్టి వేసి పూడ్చివేశారు. గతంలో ప్రధాన రహదారిలో ఉన్న మంచినీటి పైప్‌లైన్ పూర్తిగా తొలగించకుండా పూడ్చివేయడం వల్లే ఇటువంటి సమస్యలు వస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు పూర్తి స్థాయిలో సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఉప్పల్ ప్రధాన రహదారిలో కుంగి పోయిన ప్రధాన రహదారి

జంట జలాశయాలలోకి స్వల్పంగా చేరిన కొత్తనీరు

నార్సింగి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : హైదరాబాద్ మహానగరానికి దశాబ్దాల నుంచి తాగునీటిని సరఫరాచేస్తున్న జంట జలాశయాలైన గండిపేట్, హిమాయత్ సాగర్‌లలోకి స్వల్పంగా కొత్తనీరువచ్చి చేరింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి వల్ల 2 రోజులుగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురిసినా జంట జలాశయాలలోకి ఆశించిన వరదనీరు రాకపోవడం పట్ల ప్రజలు పెదవి విరుస్తున్నారు. జలాశయాలలోకి వరద నీరును తీసుకొచ్చే వాగులు,కాలువలు కబ్జాలకు గురవడం, నిర్మాణదారులు వరదనీరు వీటిల్లోకి రాకుండా దారి మళ్లించడం వల్లనే వరద నీరు రాలేదన్న అభిప్రాయం వినిపిస్తుంది.ప్రస్తుతం గండిపేట చెరువులోకి భారీగా వరద నీటిని తీసుకు వస్తున్న శంకర్‌పల్లి వాగు 8.ఫీట్లు వస్తుందని, ఇది ఇలాగే కొనసాగితే నాలుగు రోజుల్లో గండిపేట మొత్తం నిండుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే హిమాయత్ సాగర్‌లోకి వరద నీటిని తీసుకు వస్తున్న వెంకటాపూర్ వాగు పెద్ద మొత్తం లో వస్తుందని జలమండలి కార్మికులు వివరించారు. రెండు రోజులు ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు గండిపేట జలాశయంలోకి 2.3.ఫీట్ల కొత్త నీరు వచ్చి చేరింది. హిమాయత్ సాగర్‌లోకి 2.5.కొత్త నీరు వచ్చి చేరింది. గండిపేటలోకి ఆదివారం 6వేల క్యూసెక్కుల నీరు, హిమాయత్ సాగర్‌లోకి 3వేల క్యూసెక్కుల కొత్త నీరు వస్తున్నట్లు జల మండలి డిజిఎంలు నరహరి, సుదర్శన్‌గౌడ్ తెలిపారు.

మరింత వేగంగా "హైడ్రా" పని చేయాలి

చెరువులు, కుంటలు, వాగులు, నాలాలు, జలాశయాల పరిరక్షణకు ఏర్పడిన "హైడ్రా"కు మరిన్ని అధికారాలు కట్టబెట్టాలని, మరింత వేగంగా పనిచేసే అవకాశంను కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. సర స్సుల నగరం అయిన హైదరాబాద్‌లో ఇప్పుడు 2.వేల అడుగుల లోతులో బోర్లు వేస్తున్న నీరు రాక పోవడానికి ప్రధాన కారణంగా వర్షపు నీరు భూమిలో ఇంకే వెసలుబాటు లేక, నీటిని నిలువ చేసుకునే చెరువులు, కుంటలు కబ్జాల చెరలో ఉండటమే అని మేధావులు, ప్రజలు పేర్కొంటున్నారు. దశాబ్దాల నుంచి చెరువులను చెరబడుతున్న వారిపై చర్యలు తీసుకోవా

కూలిన ఇళ్ళును పరిశీలిస్తున్న లొంక నర్సిములు

భారీ వర్షానికి కూలిన ఇళ్లు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తహసిల్దార్

పెద్దేముల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: గత రెండు, మూడు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ కిషన్ అన్నారు. భారీ వర్షానికి పెద్దేముల్ మండలం హన్మాపూర్‌లో పంజుగుల దస్టప్పకు చెందిన ఇల్లు కూలిపోయింది. ఈ సందర్భంగా తహసిల్దార్ కిషన్ మాట్లాడుతూ ప్రజలు పురాతన ఇండ్లలో ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రైతులు కరెంటు స్థంభాల, ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు పోవద్దని అన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను దాటవద్దని సూచించారు. గ్రామాలలో ఎవరిదైన ఇల్లు కూలితే తమకు సమాచారం అందించాలని అన్నారు. కూలిన ఇండ్ల బాధితుల వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని అన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్పా ఇళ్ళ నుంచి బయటకు రావద్దని సూచించారు. హన్మాపూర్‌లో దస్టప్పకు చెందిన ఇల్లు కూలడంతో కాంగ్రెస్‌పార్టీ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ లొంక నర్సి ములు బాధితున్ని పరామర్శించారు. ప్రభుత్వం నుంచి ఇల్లు మంజురయ్యేలా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళతానని భరోసా కల్పించారు.

ఎదురెదురుగా కారు, డిసిఎం ఢీ

కారు డ్రైవర్ మృతి.. మృతుడు మహారాష్ట్ర వాసి

చీలాపూర్ గేట్‌వద్ద కేశవరెడ్డి పాఠశాల సమీపంలో కారును ఢీ కొట్టిన డిసిఎం దృష్యం

పూడూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : ఎదురెదురగా వస్తున్న డిసిఎం కారును ఢీకొట్టిన ఘటనలో కారు డ్రైవర్ అక్కడిక్కడే మృతిచెందిన సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని కేశవరెడ్డి రెసిడెన్సియల్ పాఠశాల సమీపంలో హైద్రాబాద్,బీజాపూర్ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది.చెన్‌గోముల్ ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి కథనం ప్రకారం పూడూరు మండలం పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామానికి చెందిన లోహెర్ ఫాంలో మహారాష్ట్ర రాష్ట్రం భండార జిల్లా,ఘనోడ్ గ్రామానికి చెందిన చేతక్ ఆనంద్‌రావు ఎండేకర్ (25) అనే వ్యక్తి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.అయితే ఆదివారం ఉదయం 6.30గంటల ప్రాంతంలో టిఎస్ 09 ఎఫ్ఎఫ్3377 నెంబరుగల్ల కారులోకూరగాయలు,పాలు తీసుకొని హైద్రాబాద్‌కు వెళుతుండగా, కేశవరెడ్డి పాఠశాల మలుపు వద్దకు రాగానే అతివేగంతో ఎదురుగా వస్తున్న జిఎ 05,టి 6654నెంబరుగల్ల డిసిఎం కారును ఢీ కొట్టింది. దీంతో కారు నుజ్జునుజ్జు అయ్యి,అందులోని డ్రైవర్ చేతక్ ఆనంద్‌రావు తలకు,దవడకు,కాళ్లకు తీవ్రరక్తగాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు.లోహెర్ ఫాం మేనేజర్ అభిషేక్ కుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అడవి ఒడిలో అంబురామేశ్వరుడు

నేడు తట్టెపల్లి అంబురామన్న జాతర.. భారీ పోలీసు బందోబస్తు

ముస్తాబైన అంబురామన్న దేవాలయం

పెద్దేముల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: శ్రావణమాసం ప్రారంభం నుంచి ముగింపు వరకు భక్తులతో కిటకిటలాడుతు,తెలంగాణ,కర్ణాటక సరిహద్దులోని దట్టమైన అటవీ ప్రాంతంలో ప్రశాంతమైన వాతవ రణంలో సకల జనుల కోర్కెలు తీర్చే కొంగు బంగారమై వెలిసిన అంబురామేశ్వరుడు పెద్దేముల్ మండల పరిధిలోని తట్టెపల్లి ప్రాం తంలో వెలిసింది. శ్రావణమాసం చివరి సోమవారం(నేడు) నిర్వహించే అంబురామన్న జాతరకు తెలంగాణలోని వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, రంగారెడ్డి,హైద్రాబాద్, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రంలోని కుంచారం, బీదర్,సేడెం,చించోలి తదితర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. శ్రావణమాసం నెల రోజుల పాటు నియమనిష్టలతో చేసిన దీక్షలను స్వామివారిని దర్శించిన అనంతరం విరమింపజేస్తారు. ఇక్కడ లభించే ఐదు ఆకుల పుండికూరకు ఎంతో ప్రత్యేకత ఉంది. భక్తుల కోలహలం, భజన,సంకీర్తనలతో ఆలయ పరిసరాలన్ని శివనామస్మరణతో మారు మోగుతాయి. కోరిన కోర్కెలను అంబురామేశ్వరుడు తీరుస్తాడని భక్తుల విశ్వా సం. నందివిగ్రహం నుంచి జాలువారుతున్న నీటి ధారాలను చూసి భక్తులు పరవశం చెందుతారు. సందర్భంగా ఎలాంటి అవాం చనీయమైన సంఘటనలు జరుగకుండా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పా టు చేసినట్లు ఎస్ఐ గిరి తెలిపారు. జాతరకు విచ్చేసే భక్తులకు మంచి నీటి సౌకర్యం, పార్కింగ్ తదితర వసతులు కల్పిస్తున్నామని ఆలయ కమిటి చైర్మెన్ వెంకటేశం, ప్రధానకార్యదర్శి అంజప్పతెలిపారు.

నిరుపేదలకు శ్రేయ ఫౌండేషన్ సాయం

సంపాదనలో ఎంతో కొంత నిరుపేదలకు ఇవ్వడంలో సంతృప్తి ఉంటుం ది. ఆ సంతృప్తిని ఎంత పెట్టినా కొనలేం. సామాజిక బాధ్యతను తమ కర్తవ్యంగా భావించి శ్రేయగ్రూప్ ఆఫ్ కంపెనీలు ఔదర్యం చూపించారు. కస్టమర్లు ఉద్యోగులకు వెన్నుదన్నుగా నిలిచారు. ఈ మేరకు ముం బైలోని రాడిసన్‌బ్లూహోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్ల డించారు.

జెపి దర్గాలో అరాచకాలను సహించను

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్ర ఆగ్రహం

షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 01) : పవిత్రమైన జహంగీర్ పీర్ దర్గాలో అరాచకాలను ఎంతమాత్రము సహించేది లేదని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరించారు. జహంగీర్ పీర్ దర్గాలో సబ్ కాంట్రాక్టర్, ఇతర వర్గాలకు మధ్య జరిగిన ఘర్షణపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం మీడియా సమావేశం సందర్భంగా ఈ ఘటనపై మాట్లాడారు. దర్గాలో గతంలో నాన్ లోకల్ కాంట్రాక్టర్లు టెండర్లు దక్కించుకొని భక్తులను అన్ని విధాల దోపిడీకి గురిచేసేవారని దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామస్థుల అభ్యర్థన మేరకు కాంట్రాక్టును స్థానికులకు అవకాశం కల్పించామని పేర్కొన్నారు. అయితే కాంట్రాక్టర్, సబ్ కాంట్రాక్టర్లు రెండు వర్గాలుగా చీలి డబ్బుల వ్యవహారంలో ఒకరిపై మరొకరు నిందారోపణలు చేసుకుంటూ దర్గా పవిత్రతను మంటగలుపుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. దర్గాలో భక్తులను వేధిస్తే ఇకపై సహించేది లేదని, బలవంతంగా వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దర్గాలో గ్రూపులను సహించబోనని హెచ్చరించారు. వ్యక్తిగత కక్ష్యలు సరికావని దర్గా పవిత్రతను దెబ్బతీయాలని ఎవరు ప్రయత్నించినా సహించబోనని అన్నారు.

భారీ వర్షాలకు పొంగుతున్న వాగులు,వంకలు

కల్వర్టు దగ్గర వరద ఉధృతిని పరిశీలిస్తున్న కలెక్టర్,ఎస్పీ

షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 01) : గత రెండు రోజులుగా నిరంతరంగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అతలాకుతలం అయ్యారు. వర్షం భీభత్సంతో జన జీవనం స్తంభించింది. షాద్‌నగర్ నియోజకవర్గంలో 13 సెం.మీ వర్షాపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ వర్షానికి నియోజకవర్గ వ్యాప్తంగా 19 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. రెండు చెరువుల కట్టలకు గండిపడ్డాయి. వివిధ కారణాల చేత వర్షానికి ముగ్గురు మృత్యువాత పడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలోని నోబుల్ పార్కులో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న మీర్ అహ్మద్ -రోఫన్ దంపతుల కుమారుడైన 13 నెలల చిన్నారి పార్కులోని వర్షం గుంతలో పడి దుర్మరణం పాలయ్యాడు. తల్లిదండ్రులు పార్కులో పనిచేస్తున్న వేళ పిల్లలతో కలిసి ఆడుకుంటున్న ఆరిఫ్ మూడున్నర ఫీట్ల నీరు చేరిన ప్రదేశంలో పడిపోయాడు. కాసేపటి తర్వాత తల్లిదండ్రులు అతన్ని వెతికి బయటికి తీశారు. చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆరిఫ్ చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. అదేవిధంగా లింగారెడ్డిగూడ గ్రామంలో వి. యాదయ్య అనే వ్యక్తి వర్షానికి తలదాచుకునేందుకు గోడ పక్కన నిలబడి ఉన్నాడు. ఈ సమయంలో గోడకు విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. అలాగే ఫరూఖ్‌నగర్ మండలం దేవునిపల్లి గ్రామంలో పల్ల చెరువు వద్ద చేపలు పట్టడానికి వెళ్ళిన గ్రామానికి చెందిన ఎరుకుల శేఖర్ (35) 20 ఫీట్ల లోతులో పడి మునిగిపోయినట్లు షాద్‌నగర్ సీఐ విజయ్ కుమార్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. షాద్‌నగర్‌లో ఆదివారం కురిసిన వర్షం 13 సెం.మీ నమోదైనట్లు ఫరూఖ్‌నగర్ మండల తహసీల్దార్ పార్థసారథి ప్రభాతవార్తకు తెలిపారు. ఇదిలా ఉండగా నియోజకవర్గంలోని ఆరు మండలాలు ఫరూఖ్‌నగర్, కొత్తూరు, నందిగామ, కొందుర్గు, చౌదరిగూడ, కేశంపేట మండలాల్లో కురిసిన విస్తార వర్షాలకు 19 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు అధికారులు ప్రకటించారు. జిల్లేడు-చౌదరిగూడ మండలం చేగిరెడ్డి ఘనాపూర్ ప్రాంతంలో వరి, జొన్న పంటలు నీట మునిగాయి.

ఇళ్ళలోకి చేరిన వరదనీరు-కూలిన ఇల్లు-రాకపోకలు బంద్

కొడంగల్/బొంరాస్‌పేట్ సెప్టెంబర్ 1ప్రభాతవార్త

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొడంగల,బొంరాస్‌పేట్ మండలాల పరిధిలోని వివిధ గ్రా మాల్లో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయి. శనివా రం రాత్రి నుంచి ఏకధాటిగా కురిసిన భారీ వర్షానికి కొడంగల్ పట్టణంలోని బాలాజీనగర్,కుమ్మరివాడలో పలు ఇళ్ళలోకి వరదనీరు భారీగా చేరడంతో ఆయా కాలనీవాసులు బిక్కుబిక్కుమంటూ జాగరణ చేశారు. అలాగే పట్టణంలోని వినాయక్ చౌరస్తాలో వరదనీరు పలు దుకాణాల్లోకి రావడంతో ఆదివారం ఉదయం నానా ఇబ్బందులు పడుతు వరదనీరును బయటకు పంపేశారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమీషనర్ బలరాం నాయక్, తహశీల్దార్ విజయ్‌కుమార్‌లు సిబ్బందితో బాలాజీనగర్‌కు చేరుకొని పరిస్థితిని సమీక్షించి ఇళ్ళలోని వర దనీరును బయటకు పంపేందుకు చర్యలు తీసు కున్నా రు. మరోపక్క మండల పరిధిలోని ఖాజా అహ్మద్‌పల్లి- చిట్లపల్లి గ్రామాల మధ్యగల బ్రిడ్జిపై నుంచి వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఆయా గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి.అలాగే అప్పాయిపల్లి-ఆశమ్మకుంట తండా,మైసమ్మ తండాల మధ్యలో గల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఆయా తండాల ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి.భారీ వర్షానికి బొంరాస్‌పేట్ మండల వాప్తంగా చెరువులు అలుగు పారుతున్నాయి.మండల పరిధిలోని ఎర్రుమళ్ళ గ్రామంలో ఉన్న కాకరవాణీ ప్రాజెక్టు,మదనపల్లి తండా చెరువు అలుగు పారుతుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలావుండగా భారీ వర్షాల కారణంగా మహంతిపూర్ గ్రామంలో కొండమొల హన్మంతు ఇల్లు కూలిపోయింది.కాగా శనివారం 122.2ఎంఎం వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి : తహశీల్దార్

కోట్‌పల్లి,సెప్టెంబరు 01, ప్రభాతవార్త; ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోట్‌పల్లి తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నాడు అయన మీడియాతో మాట్లాడారు. వర్షం కారణంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు సురక్షి తంగా ఉండాలన్నారు. ప్రజలు అవసరమైన ప్రయాణాలు ప్రమాదకరమైన నివాసంలో ఉండకుండా గ్రామీణ ప్రాంతాలల్లో ఉన్న పాఠశాల లాంటి ప్రదేశాన్ని ఎంచుకోవాలన్నారు. గ్రామాలల్లో కాల్వాలు ఉండటంతో వర్షం కారణంగా వాగులు ప్రవహించే అవకాశం ఉన్నందున వాటిని దాటే ప్రయత్నం చేయకూడదన్నారు. గ్రామంలోని రైతులు పంట పోల్లాలకు వెళ్ళకూడద న్నారు. ఏవరైతే రైతులు పంట పోల్లాలకు వెళ్ళితే మోటర్లు, స్విచ్లు వేస్తే వర్షం వల్ల తడిసి ఉండటంతో ప్రమాదలు పొంచి ఉంటుదని కావున రైతులు బోరు మోటర్లు దగ్గరకు స్విచ్లు వేయవద్దన్నారు. ఇంకా రెండు రోజులు అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఏవరు కుడా ప్రజలు బయటకు రావద్దన్నారు. రోడ్లుపైన ఉన్నటువంటి వీధి లైట్లు స్తంబాలను ట్రాన్స్ ఫర్మర్లును ఎవ్వరు కుడా వాటిని తాకరాదన్నారు.

భారీ వర్షాలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ ,ఎస్పీ

కొడంగల్, సెప్టెంబర్ 1ప్రభాతవార్త భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అ ప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ.కే.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు.కొడంగల్ పట్టణంలో భారీ వర్షాల నేపథ్యం లో కల్వర్టుల ద్వారా వెళ్ళే వరద ఉధృతిని వారు ఆదివా రం పరిశీలించారు. ఉదయం పట్టణంలో జిల్లా ఎస్పీ, ఆర్‌అండ్‌బీ,మున్సిపల్,ఇరిగేషన్,రెవెన్యూ అధికారులతో రోడ్లపై ఆగి ఉన్న నీటిని క్లీయర్ చేయించారు.ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతు రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ సూచనల మేరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని,ప్రజలు ఎవ్వరు కూడ చెరువుల దగ్గరకు వెళ్ళరాదని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.కొడంగల్ చెరువులో కలిసే నాలాలను,నస్కల్ వాగును,పర్సాపూర్ వెళ్ళే వాగులలో వరద ఉధృతిని పరిశీలించారు. కార్యక్ర మంలో జిల్లా అర్‌అండ్‌బీ,ఇరిగేషన్,మున్సిపల్ అధికా రులు, తహశీల్దార విజయ్‌కుమార్ తదితరులున్నారు.

భారీ వర్షానికి కూలిన ఇంటి గోడ

దౌల్తాబాద్,సెప్టెంబర్ 01,ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని తిర్మాలాపూర్ గ్రామంలో శనివారంరోజు రాత్రి కురిసిన భారీ వర్షానికి వడ్డే పెద్దఅనంతయ్య ఇంటి గోడ కూలిపోయింది.ఇంటి గోడకూలే సమయంలో వడ్డే అనంతయ్య తన ఇద్దరు భార్యలు,ముగ్గురు కూతుర్లు మొత్తం ఆరుమంది ఇంట్లోనే ఉన్నారు.ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదు.నిరుపేద కూలీ అయిన అనంతయ్య ఇంటి గోడ కూలిపోవడంతో ఉండడానికి ఇల్లు లేక తమ కుటుంబం రోడ్డున పడడం జరిగిందన్నారు.ప్రభుత్వం తమ కుటుంబానికి సహాయ సహకారాలు అందిచి తమను ఆదుకోవాలన్నారు.

చెరువును నుంచి నీటిని పంపేందుకు యత్నం

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మం డలం వెంకటాపర్‌లోని నాడెంచెరువు తూము ధ్వంసం చేసి నీటిని బయటకు పంపే ప్రయత్నం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని నాడెంచెరువు కట్టను కాంగ్రెస్‌పార్టీ నాయకులు పరిశీలించారు. వర్షాలకు చెరువు నిండటంతో బఫర్‌జోన్‌లో నిర్మాణాల వద్దకు నీరు వస్తుందని బయటకు తూము ద్వారా బయటకు పంపేందుకు శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చెరువు తూము షెటర్‌ను తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో సమాచారం తెలుసుకున్న ఇరిగేషన్ ఏఇ పరమేశ్ చేరుకొని తూము వద్ద నీరు బయటకు వెళ్లకుండా జేసిబీతో మట్టిని పోసి అడ్డుకట్ట ఏర్పాటు చేయించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కరె రాజేశ్, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు రదమల్ల బోజిరెడ్డి, పసులాది నర్సింగ్‌రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.వినోద్‌కుమార్ తదితరులు చేరుకొని తూమును పరిశీలించి మత్స్యకారులు, గ్రామస్తు లతో మాట్లాడారు. చెరువులో నీటిని బయటకు పంపించేందుకు పట్టాదారులు, భవన నిర్మాణ దారులు కలిసి మూసి ఉన్న తూము షెటర్‌ను తాడుతో కట్టి పైకి లేపారని, చేపలు దిగువకు వెళ్లాయని మత్స్యకారులు వాపోయారు. ఈసమాచారం రావడంతో పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్ బి.రాజువర్మ చేరుకొని పరిశీలించారు. చెరువులో ఎఫ్‌టిఎల్ పరిధిని తగ్గించాలనే దురుద్దేశ్యంతో కొందరు తూముకు ఆటంకం కల్గించారని వజ్రేశ్‌యాదవ్ ఆరోపించారు. దీనిపై హైడ్రా కమీషనర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రత్యేక జీవోలతో వెంకటాపూర్ రోడ్డును కుదించారని ట్రాఫిక్ పెరిగి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొ న్నారు. అనురాగ్ కళాశాల వద్ద తూము ధ్వంస ం చేసిన వారిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నాడెం చెరువును ఆ క్రమణదారుల నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు. ఈమేరకు చెరువు తూము తొలగించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఏఈ పరమేశ్ పోచారం ఐటీసీ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రిపోర్టర్ అని చెప్పుకుని వ్యాపారులను బెదిరించి డబ్బు వసూల్

కొత్తూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : గత శుక్రవారం జరిగిన ఇర వర్గాల ఘర్షణలో అసలు నింధితులను పోలీసులు రిమాండ్ తరలిం చారు. కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ జెపీ దర్గాలో జరిగిన ఇరువ ర్గాల ఘర్షణలో పోలీసుల విచారణలో బిగ్‌టీవీ రిపోర్టర్ ఫయాజ్ అతని గ్యాంగ్‌దేనని తేల్చి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరా ల ప్రకారం... ఫయాజ్ అలియాస్ ఎండీ ఫయాజ్ మునవర్ వృత్తి బిగ్‌టీ వీ రిపోర్టర్, ఇన్ముల్‌నర్వ కొత్తూర్ మండలం అని, నింధితుడు గతంలో తొలి వెలుగు, 4టీవీ, రాజ్ టివి రిపోర్టర్‌గా పనిచేసి జేపీ దర్గాలోని కాంట్రాక్టర్, సబ్ కాంట్రాక్టర్స్, వ్యాపారస్థులను, కంపెనీ యాజమాన్యం, స్కూల్‌ల దగ్గరికి వెళ్లి రిపోర్టర్‌ను అని బెదిరించి నెలవారి మామూళ్లు వసూల్ చేశాడు. ఈ విషయమై పలుమార్లు సంబంధిత చానెల్‌లకు సంబంధిత హెడ్‌ఆఫీస్‌లో ఫిర్యాదు చేయగా రిపోర్టర్‌గా తొలగించారు. తర్వాత యూట్యూబ్ చానెల్ పెట్టుకుని ఇన్ముల్‌నర్వ గ్రామస్థులైన మీర్జా షౌకత్,సదాక్ అలియాస్ మహమ్మద్ సాదిక్, ఎండీ అర్షద్, ఎండీ జమిల్ అన్సారి మరికొంత మందితో వర్గం ఏర్పాటు చేసుకుని కట్టెలు, రాడ్స్ పట్టుకుని మళ్లి యేథావిధిగా నెలవారి మామూళ్లు బెదిరించి, కొట్టి దౌర్జన్యంగా వసూల్ చేసేవాడు. ఈమధ్యన బిగ్‌టీవీ రిపోర్టర్‌గా చేరి కూడా తన పద్ధతి మార్చుకోకుండా యేథావిధిగా వసూల్ చేసేవాడు. జేపీ దర్గా సబ్ కాంట్రాక్టర్స్ హబీబ్, సయ్యద్ రఫీక్, నవాజ్, సయ్యద్ మహమ్మద్ సయ్యద్ అస్మత్‌లా దగ్గర ప్రతి నెల రూ.10వేల నుంచి రూ.20వేల వరకు వసూల్ చేసినాడు. ఏక మొత్తంలో రూ.5లక్షలు డిమాండ్ చేయడంతో సబ్ కాంట్రాక్టర్స్ ఒప్పుకోకపోవడంతో అగస్టు 30న కట్టెలు చెక్కలతో, చాకుతో బజ్జీలు వేంచే జాలితో విచక్షణ రహితంగా కొట్టి గాయపర్చినారు. రఫిక్ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ నరసింహారావు నింధితులను పట్టుకునుటకు బృందా లుగా ఏర్పడి గాలిస్తుండగా శనివారం సాయంత్రం 5:20గంటలకు నింధితులు తిమ్మాపూర్ బస్టాప్‌లో ఉండగా ఫయాజ్ అలియాస్, ఎండి ఫయాజ్ మునవర్ తండ్రి ఎండీ సజ్జద్ మునవర్‌తో పాటు మీర్జా షౌకత్, మహమ్మద్ సాదిక్, ఎండీ అర్షద్ తండ్రి ఎండీ నయూద్, ఎండీ జమిల్ అన్సారి తండ్రి ఎండీ అఖిల్ అన్సారి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు.

కొడంగల్‌లో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

కోడంగల్, సెప్టెంబర్ 1ప్రభాతవార్త

సెప్టెంబర్ 1న సీపీఎస్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని ఆదివారం కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు తెలంగాణా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తలపెట్టిన ఉద్యోగ,ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్‌ల టీజీఈజేఏసీ అధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టీజీఈజేఏసీ జిల్లా నాయకులు ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతు సీపీఎస్ విద్రోహ దినాన్ని సెప్టెంబర్ 1న 2004న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీపీఎస్ విధానాన్ని ప్రవేశపెట్టి పాత పెన్షన్‌ను తొలగించడం ద్వార ఉద్యోగ,ఉపాధ్యాయుల హక్కులను ప్రభు త్వాలు కాలరాశాయని నాటి నుంచి నేటి వరకు ఉమ్మడి రాష్ట్రంలో మొదలుకొని స్వరాష్ట్రం వరకు సీపీఎస్ రద్దు కొరకు సెప్టెంబర్ 1న సీపీఎస్ విద్రోహ దినంగా పాటిస్తూ నిరసన తెలుపడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో రెండు లక్షల యోభైవేల ఉద్యోగుల ఐక్యతను చాటుతూ తెలంగాణా వ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయని తెలిపారు.టీజీఈజేఏసీ మండల బాధ్యులు క్రాంతికుమార్ మాట్లాడుతు ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ అనంతరం భద్రతగా నిలిచే పెన్షన్ లేకపోవడం తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తున్నది అన్నారు.ఇందుకుగాను ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హమీని నిలబెట్టుకొని ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని కోరారు.కార్యక్రమంలో దినేష్‌కుమార్, అశోక్,వేణు,రమేష్,కరుణాకర్, చంద్రకాంత్,వెంకట్‌రాములు,అశోక్,రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు

జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

ధారూర్,సెప్టెంబరు 1, ప్రభాతవార్త: ఎడతెరిపిలేకుండా కరుస్తున్న భారీ వర్షానికి ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని వికారాబాద్ జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సూచించారు. ఆదివారం మండల పరిధిలోని కోటిపల్లి ప్రాజెక్టు ఉద్రిక్తికి నాగసం బందర్ ధారూర్ మధ్యలో ఉన్న కల్వర్టుపై భారీగా వరద రావడంతో వికారాబాద్ డివిజన్ ఆర్డివో వాసుచంద్రతో కలిసి ఆయన పరిశీలం చారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ మాట్లా డుతూ రైతులు ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని అన్నా రు. ఆయనతోపాటు తహసీల్దార్ శ్రీనివాస్‌ఎండిపివో నరసింహు లు కోట్‌పల్లి ఎంపిడివో డానియల్ ఎంపివో షఫిఉల్లాఖాన్ ఎస్ఐ వేణుగో పాల్‌గౌడ్ పంచాయతీ కార్యదర్శి మహబూబ్ శ్రీనివాస్ బాల్‌రా జ్ తిరుపతి తదితరులు ఉన్నారు.

వినాయక ఉత్సవాల మేజ్చల్ అసెంబ్లి కోకన్వీనర్‌గా రవీందర్‌గౌడ్

శామీర్‌పేట, సెప్టెంబరు 1, ప్రభాతవార్త వినాయక ఉత్సవాల సందర్భంగ మేజ్చల్ అసెంబ్లీ కోకన్వీనర్‌గా ఎన్.రవీందర్‌గౌడ్ (తూం కుంట) నియమితులయ్యారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీకి చెందిన ఎన్.రవీందర్‌గౌడ్‌ను వినాయక ఉత్సవాల సందర్భంగ భాగ్యనగర్ వినాయక ఉత్సవాల నిర్వాహణ కమిటీ వారు వినాయక ఉత్సవాల మేజ్చల్ అసెంబ్లీ కోకన్వీనర్‌గా నియమించటం జరిగిందని ఎన్.రవీందర్‌గౌడ్ తెలిపారు.

విద్యుద్ఘాతంతో విజ్ఞాన్ ప్రిన్సిపాల్ మృతి

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు కరెంట్‌షాక్‌తో ఓ స్కూల్ ప్రిన్సిపాల్ మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధి లో ఆదివారం చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని విజ్ఞాన్ ప్రభోధనాంద స్కూల్‌లో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్‌రావు (48) తాను నివాసం ఉంటున్న భవనంపైన వర్షానికి నీరు చేరడంతో తొలగించే ప్రయత్నంలో కరెంట్‌షాక్ తగిలి మృత్యువాత పడ్డారు. ఉదయం అల్పాహారం చేసిన ప్రిన్సి పాల్ శ్రీనివాస్‌రావు ఉదయం 10 గంటలకు తన భవనంలోకి వెళ్లి పైన చూడగా నీరు నిలిచినట్లు కనిపించడంతో పైకి వెళ్లి చెత్తను శు భ్రం చేసి నీటిని తొలగించేందుకు ప్రయత్నించగా పక్కనే కరెంట్ తీగలు ఉండటంతో ప్రమాదవశాత్తు కరెంట్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా ఆదివారం స్కూల్‌కు సెలవు కావడంతో ఉదయం ప్రిన్సి పాల్

టేక్మాల్ నుండి జోగిపేట వైపు రాక పోకలు బంద్

- భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తం...

వర్షాలకు వంతెనపై నుంచి గుండు వాగు పొర్లుతున్న దృశ్యం

టేక్మాల్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజానీకం అవస్థలు పడ్డారు. టేక్మాల్ మండల పరిధిలోని వాగులు వంకలు నిండు కుండులుగా మారి అలుగులు పారుతున్నాయి. టేక్మాల్ నుండి ధనుర వెళ్లే రోడ్డును గుండ కమ్మేసింది. అటు కుసంగి ధనుర మధ్యలో గల రోడ్డు, ఎలకుర్తి శేరిపల్లి రహదారులపై నుండి గుండపొంగి ప్రవహించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టేక్మాల్ తహశీల్దార్ తులసిరాం, ఎంపిడిఓ రియజోద్దిన్, ఆర్ఐ శ్రీకాంత్, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రాక పోకలు పూర్తిగా నిలిపి వేశారు. ప్రమాదం పొంచి ఉందని ఎవరు రోడ్డు దాటే సాహసం చేయవద్దన్నారు.

రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి బొడ్మట్‌పల్లిలో జనకమ్మ, సాలోజిపల్లి గ్రామాల్లో పోచయ్యలకు చెందిననఇళ్లు కూలిపోయాయి. ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదన్నారు. శిథిలావస్థలోఉన్న ఇళ్లలో ఉన్న వారంత ఖాళీ చేసి సవీ ఎపంలో ఉన్న పాఠశాలల్లో, గ్రామ పంచాయితీ భవనాల్లోనఉండాలన్నారు. వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే రైతులు విద్యుత్ వాడకం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని టేక్మాల్ తహశీల్దార్ తులసిరాం సూచించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్లలోంచి బయటకు వెళ్ల వద్దన్నారు.అనవసరంగా బయటకు వెళ్లి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దన్నారు.

ఆదర్శపాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

జహీరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: పట్టణంలోని ఆదర్శపాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో విద్యను అభ్యసించినపూర్వవిద్యార్థులు ఆదివారం రోజున పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్య క్రమాన్ని ఎంతో ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు.

చిన్ననాటి రోజులను స్నేహితులు నెమరు వేసు కుంటూ ఆనందోత్సవాలతో రోజును గడిపారు. నాడు విద్యాబుద్దులు చెప్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి శాలువాలతో సత్కరించి మెమో టోలు అందించి ఆశీర్వచనాలు అందుకున్నారు. సుమారు 24 సంవత్సరాల తరువాత ఎక్కడె క్కడో వివిధ రంగాల్లో స్థిరపడిన విద్యార్థులు ఈ ఆత్మీయనమ్మేళనాన్నిజరుపుకోవడం, ఎంతో అద్భు తంగా ఏర్పాటు చేసినఈకార్యక్రమానికి తమను గుర్తు పెట్టుకుని ఆహ్వానించడం ఆనం దంగా ఉందని పూర్వ ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

వరదనీటితో నిండిన ప్రాజెక్టులు

సిర్గాపూర్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: మండలంలోని నల్లవాగు ప్రాజెక్టులోకి వరద నీరు కొనసాగుతోందని ప్రాజెక్టు ఏఈ సూర్యకాంత్ తెలిపారు. గత రెండు రోజులుగా ఎగువ ప్రాంతలో కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులోకి 100 క్యూసెక్కుల వరద నీరు చేరిందని అధికారి వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి సామర్థ్యం 1493 అడుగులు కాగా ప్రస్తుతం 1485 అడుగుల వద్ద నీరు స్టోరేజ్ అయినట్లు సూర్యకాంత్ వెల్లడించారు.

అలుగుపారుతున్న ఉజులంపాడ్ ప్రాజెక్టు...

మండల పరిధిలోని ఉజులంపాడ్ గ్రామ శివారులోని ఉజులంపాడ్ ప్రాజెక్టు నిండుకుని అలుగు పారుతోంది. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులోకి వరద నీరు చేరుకుంటోంది. ప్రాజెక్టు నిండుకుని దిగువకు వరద జలాలు పరవళ్లు తొక్కుతున్నాయి. భారీ వర్షాలు కురుస్తుండటంతో రైతులు సాగు చేసుకుంటున్న పంటలు నీటమునిగాయి.

తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి: సిది ్దపేటలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ అన్నారు.పట్టణ కేంద్రంలో వర్షం నీరు రోడ్లపై వరదలుగా ప్రవహిస్తుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కురుస్తున్న వర్షాలపై అధికారులు,నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచించిన విషయాన్ని గుర్తు చేశారు.పట్టణంలో ఇండ్లు కూలే దిశలో ఉన్న వాటిని మున్సిపల్ అధికారులు గుర్తించి ప్రాణ,ఆస్థి నష్టం జరగకుండా చూడాలని సూచించారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి భయటకు వెల్లవద్దన్నారు

రేపు న్యాల్‌కల్‌లో రైతుల నిరాహార దీక్ష

న్యాల్‌కల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: మండల పరిధిలోని డప్పూర్, వడ్డి, మల్లి గ్రామాల శివారులో ఫార్మాసిటీ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఈ నెల 3వ తారీఖున మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో ఆయా గ్రామాల రైతులతో కలిసి నిరాహార దీక్షను నిర్వ హిస్తున్నట్లు రైతు ఉద్యమకారుడు ఆనంద్ ఈశ్వర్ తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సిద్దిపేట నియోజకవర్గంలోని ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ విజ్ఞప్తి చేశారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. భారీ వర్షాల మూలంగా ప్రజలకు ప్రాణ, ఆస్థినష్టం జరగకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలని కోరారు. వర్షాలతో ప్రజలకు ఎక్కడైన ఇబ్బందులు వస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుండి సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. పొంగిపొర్లుతున్న వాగులు, వంకల వద్దకు చిన్నపిల్లలను వెళ్లనివొద్దన్నారు. వర్షాల మూలంగా నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సంప్రదించాలన్నార. భారీ వర్షాల మూలంగా మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనరిసింహా, జిల్లా కలెక్టర్ మను చౌదరి, సీపీ డా॥అనురాధ ఎప్పటి కప్పుడు సమీక్షిస్తున్నారని తెలిపారు.

వర్షంతో జాగ్రత్తగా ఉండండి : తహశీల్దార్, ఎస్ఐ

మనూర్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ వెంకటస్వామి, ఎస్ఐ చల్లా రాజశేఖర్‌లు మండల ప్రజలకు వేరు వేరుగా సూచించారు. గ్రామాల్లో విద్యుత్ స్థంభాలు, చెట్ల వద్ద నిల్చోవద్దన్నారు. పొంగిబొర్లుతున్న వాగులు, వంకల వద్ద సెల్ఫీల కొరకు ప్రయత్నించవద్దన్నారు. అత్యవసరమైతే తప్ప ఇంటి గడప దాటవద్దన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడదని, ప్రత్యామ్నాయంగా సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అత్యవసరమైతే కంట్రోల్ రూం 9290558580కు కాల్ చేయాలని తహసీల్దార్ వెంకటస్వామి, 8712656758ను సంప్రదించాలని ఎస్ఐ రాజశేఖర్‌లు మండల ప్రజలకు సూచించారు.

అవసరమైతేనే గడప దాటండి : ఎస్ ఐ క్రాంతికుమార్

పుల్కల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతేనే ప్రజలు తమ ఇంటి గడప దాటి బయటకు పోవాలని ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ సూచించారు. రానున్న 48 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ స్థంభాలు, చెట్ల కింద నిల్చోకూడదన్నారు. వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నందున చేపటు పట్టే వారు, పశువుల కాపరులు, రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసరమైతే 8712656754కు లేదా 100కు సమాచారం అందించాలని ఎస్ఐ క్రాంతి కుమార్ సూచించారు.

భారీ వర్షాలపై ప్రజలు అవగాహనతో ఉండాలి

నారాయణఖేడ్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: రానున్న రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది మోహీద్ పటేల్ సూచించారు. అత్యవసర పనులు ఉంటేనే కాని ప్రజలు తమ ఇంటి బయటకు పోవద్దని, విద్యుత్ స్థంభాలు, చెట్లు, వాగులు, వంకలకు దూరంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే విద్యుత్, మున్సిపల్ డిజాస్టర్ రెస్పాన్స్ బృందాలు అందుబాటులో ఉంటాయని ఆయన సూచించారు. భారీ వర్షాలతో ప్రజలు అవస్థలు పడకుండా ఇండ్లలోకి వరద నీరు ప్రవేశించ కుండా, రోడ్లపై నీరు నిల్చోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు మోహీద్ పటేల్ సూచించారు.

మండలంలో పొంగిపొర్లుతున్న వాగులు

న్యాల్‌కల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్సాల మూలంగా మండల ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. గ్రామాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్సాలతో గ్రామాల శివారులోని వాగులు, వంకలు పొంగి బొర్లుతుండటంతో అటుగా ప్రజలకు ప్రయాణించే అవకాశం లేకుండా పోతోంది. వర్సాలకు దెబ్బతిన్న సాగు చేస్తున్న పంటలను పరిశీలించేందుకు వెళ్లే అవకాశం లేక రైతులు ఇంట్లోనే బెంగతో అల్లాడుతున్నారు. మండల పరిధిలోని రేజింతల్ గ్రామ శివారులోని మామిడ్లవాగు పొంగిబొర్లుతుండటంతో రేజింతల్ నుంచి ఝరాసంగం, ఎల్లోయి, పొట్టిపల్లి గ్రామాలకురాకపోకలు పూర్తిగా ఆగిపోయారు. గత సంవత్సరం ఇదే వాగుదాటుతుండగా ఓ వ్యక్తి చెరువులో కొట్టుకుపోయి మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. ఆదివారం డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి మండలంలోని హద్నూర్, రేజింతల్, డప్పూర్ గ్రామాల శివారులోని వాగులను పరిశీ లించి ప్రజలకుపలుసూచనలు చేశారు. పొంగిబొర్తుతున్న వాగులతో ప్రజలు, ప్రయాణీకులు అవస్థలు పడకుండా ఉండేందుకు కానిస్టేబుల్, ఇద్దరు విఆర్ఓలను ఉంచినట్లు డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి పేర్కొన్నారు.

సిఐగా పదోన్నతి పొందిన రామునాయుడు

న్యాల్‌కల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: హద్నూర్ పోలీసు ఠాణాలో ఎస్ఐగా సేవలు అందిస్తున్న రామునాయుడు సిఐగా పదోన్నతి పొందారు. సిఐగా పదోన్నతి కల్పిస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో హద్నూర్ పోలీసులు, మండల నాయకులు రామునాయుడుకు శుభ కాంక్షలు తెలుపుతూ అభినందించారు.

పొంగుతున్న వాగులతో జాగ్రత్తగా ఉండాలి : తహశీల్దార్

ఝరాసంగం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ దొరుయతరం, ఎస్ఐ నరేష్‌లు మండల ప్రజలకు సూచించారు. ఆదివారం మండల పరిధిలోని ఎల్గోయి, ప్యారవరం గ్రామాల్లో బొర్లుతున్న వాగులను అధికారులు పరిశీలించి ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రజలు వాగులు, వంకలు దాటవద్దని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజలు అటుగా వెళ్లకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. అధికారుల వెంట పంచాయితీ కార్యదర్శి యాసిన్, రాజ్‌కుమార్‌లు ఉన్నారు.

చిల్డ్రన్ హోంకు శిథిలావస్థ నివాసులు

నారాయణఖేడ్ టౌన్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉంటున్న వారిని చిల్డ్రన్‌హోమ్‌కు తరలించినట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ తెలిపారు. నిజాంపేట గ్రామానికి చెందిన దూదేకుల రిజ్వాన్ తన కుటుంబ సభ్యులతో కలసి నారాయణఖేడ్ పట్టణంలోని మంగల్‌పేట్‌లో అద్దె ఇంట్లో ఉంటున్నారని, అద్దె ఇల్లు శిథిలావస్థలో ఉండటంతోముందుజాగ్రత్తగా మున్సిపల్ అధికారులుపట్టణంలోని చిల్డ్రన్‌హోంకు తరలించారన్నారు. మున్సిపల్ పరిధిలో కూలే దశలో ఉన్న ఇండ్లలో ఎవరైనా ఉంటే మున్సిపల్ వారికి సమాచారం అందిస్తే సురక్షిత ప్రాంతాలకు తరలిస్తారని వైస్ చైర్మన్ దారం శంకర్ మున్సిపల్ ప్రజలకు సూచించారు

భారీ వర్షాలకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

గుమ్మడిదల, సెప్టెంబర్1 ప్రభాతవార్త: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వల్ల రాబోయే మరో మూడు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు ఉండటం మూలంగా గుమ్మడిదల మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉంటూ విపత్తును ఎదుర్కోవాలని మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరవధికంగా పడుతున్న వర్షానికి పాడుబడ్డ ఇళ్లలో ఉండరాదని, అలాగే చెరువులు, కుంటలు, నాలాలు నిండి పొంగిపొర్లే అవకాశం ఉన్నందున అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, ఇళ్లలోనే ఉంటూ ఎప్పటికప్పుడు గ్రామ, మండల అధికారులతో అనుసంధానం ఏర్పరచుకొని సమాచారం చేరవేయాలని కోరారు. అలాగే ప్రజలు వేడి నీరు, వేడి ఆహారం తీసుకొని పలు రకాల వ్యాధులకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఈ సమయంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున సాధ్యమైనంత మట్టుకు శుభ్రత పాటించి ఇళ్లలోనే ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, కలరా వంటి వ్యాధులు వ్యాపించకుండా కొద్దిగా ఆరోగ్యం పట్ల అనుమానం ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యాధికారి పర్యవేక్షణలో తగు మందులు వాడుతూ జాగ్రత్త వహించాలని మండల ప్రజలకు తెలియజేశారు.

పొంగిన మంజీర : దుర్గా ఆలయం మూసివేత

-రాజగోపురం వద్ద భక్తుల పూజలు

పాపన్నపేట, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: శనివారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్సాలకు మంజీరా నది పొంగిపొర్లుతోంది. మంజీరా నది బోర్లుతుండటంతో వనదుర్గా ప్రాజెక్టు వరవళ్లు తొక్కుతూ దుర్గామాత ఆలయం ముందర నుంచి నిజాంసాగర్ వైపు పరుగులీడుతుండటంతో ఏడుపాయల వన దుర్గా భవాని మాత ఆలయాన్ని ఆదివారం మధ్యా హ్నం ముసివేశారు. ఆలయానికి వచ్చిన భక్తులు ఆలయ ప్రాంగణంలోని రాజగోపురంలో అమ్మ వారి ఉత్సవ విగ్రహానికి పూజా కార్ య క్రమాలు నిర్వహించి దర్శించుకుంటున్నారు. ఆలయం ముందు నుంచి వరద నీరు అధికంగా ప్రవహి స్తుండటంతో భక్తులు ప్రమా దాలకు గురికా కుండా ఉండేదుకు ఆలయాన్ని మూసేసి రాజ గోపురంలో అమ్మవారికి పూజా కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు. వర్షాలుతగ్గే వరకు రాజ గోపు

ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం మూసివేస్తున్న అర్చకులు

రం లోనే భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహి స్తారని ఆలయ ఈఒ చంద్రశేఖర్ తెలిపారు. ఆల యానికి జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్‌రెడ్డి డిఎస్ పితో చేరుకుని ప్రమాద సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవా లని బాధ్యులను ఆదేశించారు. భక్తులు రాజగోపు రం ముందుగా బారికేడ్లు దాటి ఆలయం వైపు వెళ్లవద్దని ఎస్పి సూచించారు.

వర్షానికి కూలిన డిపో ప్రహారీ గోడ

మరమ్మత్తులు చేయాలని కాలనీ వాసుల వేడుకోలు

హుస్నాబాద్‌రూరల్,సెప్టెంబరు01,ప్రభాతవార్త : శనివారం సాయంత్రం నుండి కురుస్తున్న భారీ వర్షానికి ఆదివారం రోజున హుస్నాబాద్ బస్‌డిపో ప్రహారీ గోడ కూలిపోయింది. అయితే ఈ గోడ కూలలిపోయే అవకాశం ఉంది మరమ్మ త్తులు వెంటనే చేపట్టాలని కాలనీ వాసులు గతంలో పలు మార్లు అధికారులకు విన్నవించిన పట్టిం చుకున్న పాపాన పోలేరని డిపో కాలనీలో ఉండే రాజుయాదవ్‌తో పాటు కాలనీ యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆదివారం కూలిన ప్రహారీ గోడను పరిశీలించిన వారు మాట్లాడుతూ కూలిన గోడకు ఆనుకుని ఉన్న అడ్డుగా ఉన్న గోడ సైతం శిథిలావస్థకు చేరిందని కనీసం దానినైనా వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తు న్నారు.ఈ ప్రహారీ గోడల మరమత్తులు చేయ ఎకుంటే కాలనీ వాసులకు ప్రాణభయం ఉంద న్నారు. విషయం చెప్పెందుకు డిపో మేనేజరుకు ఫోన్ చేస్తే ఆయన స్పందించడం లేదని ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించాలని వేడుకుంటున్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగ జేఏసి నాయకులు గ్యాదరి పరమేశ్వర్ డిమాండ్ చేశారు.ఆదివారం రోజున ఉద్యోగ జేఏసి ఆధ్వర్యంలో నూతన ఫించన్ విధానాన్ని రద్దు చేసి పాన విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ముస్తాబాద్ చౌరస్తా నుండి ఎసిపి కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభత్వం తీసుకొచ్చిన నూతన పెన్షన్ విధానంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని,ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్,శశిధర్‌శర్మ, రాజేశం, యాదగిరి,భూపాల్,విజేందర్‌రెడ్డి, చంద్రారెడ్డి,దేవరాజ్ పాల్గొన్నారు.

బడంపేటకు చేరుకున్న మహాపాదయాత్ర

జహీరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: ఆగూర్ శివరాజ్, సిద్దాపురం అరుణ్‌ల ఆధ్వర్యంలో బడంపేట రెండో మహాపాదయాత్ర ఆదివారం ఘనంగా ముగిసింది. జహీరాబాద్ పట్టణం నుంచి బయలు దేరిన మహాపాదయాత్ర కోహీర్ మండలంలోని బడంపేటలో శ్రీ రాచన్నస్వామి ఆలయానికి చేరుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపి బిబి పాటిల్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ జిల్లా అధ్యక్షులు మధుశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిమిశెట్టి జయప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు గందికి రాజు, జిల్లా కోశాధికారి చంద్రకాంత్, జిల్లా ఆర్గనైజింగ కార్యదర్శి బండి శ్రీనివాస్, అరుణ కౌలాస్, ఉదయ్ కౌలాస్, వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

వర్గల్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త): వర్గల్ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి ఆలయం శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో భక్తులతో సందడిగా మారింది. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చు కోవడంతో పాటు సామూహికసత్యనారాయణ వ్రతాలు జరిపించుకున్నారు.4వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది, గౌరారం అవుట్‌పోస్ట్ పోలీస్ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు.

ఉమా సంగమేశ్వర ఆలయంలో

కాశీ బుగ్గ దర్శనం : పరవశించిన భక్త జనం

పెద్దశంకరంపేట, సెప్టెంబర్1 ప్రభాతవార్త: పెద్దశంకరంపేట మండల పరిధిలోని కొప్పోలు ఉమా సంగమేశ్వర స్వామి ఆలయం గర్భగుడిలో ఆదివారం ఉదయం కాశీ బుగ్గ (నీరు) రావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసినప్పుడు ఆలయ గర్భాలయంలోకి ప్రత్యేకంగా నీరు రావడాన్ని కాశీబుగ్గ అని, ఇక్కడి ప్రాంత భక్తుల నమ్మకం, కొప్పోలు ఉమా సంగేశ్వర స్వామి గర్భాలయంలో కాశీ బుగ్గ రావడతో ఈ నీటిని భక్తులకు తీర్థంగా ఇచ్చినట్లు ఆలయ పూజారి సంగప్ప తెలిపారు. దాదాపు గత పది సంవత్సరాల క్రితం కాశీ బుగ్గ వచ్చినందని, ఈ సంవత్సరం శ్రావణమాసంలో కాశీ బుగ్గ వచ్చిందని పూజారులు పేర్కొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయడంతో పాటు కీర్తనలు భజనలు చేశారు. ఆలయంలో భక్తులందరికీ కల్హేర్ మండలానికి చెందిన గుర్రపు మచ్చేందర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఆలయాలను దర్శించుకున్న రాజస్థాన్ అడ్వకేట్ జనరల్

ఝరాసంగం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: రాజస్థాన్ అడ్వకేట్ జనరల్ శక్తి ఉదయ్‌కుమార్ సాగర్ ఆదివారం శ్రావణ మాసం ఆదివారాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని, మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి ఆశ్రమాన్ని కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయానికి, ఆశ్రమానికి చేరుకున్న ఉదయ్‌కుమార్‌ను ఆలయ, ఆశ్రమ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దత్తగిరి ఆశ్రమంలో ఉదయ్ కుమార్ జ్యోతిర్లింగాలను, శనైశ్చరుడిని, పంచ వృక్షాలను దర్శించుకుని ఆశ్రమ పీఠాధిపతులు వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ డాక్టర సిద్దేశ్వర మహారాజ్‌ల ఆశీర్వచనం అందుకున్నారు.

వర్షాలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

- చెరువులు, కుంటలను పరిశీలించిన తహశీల్దార్ గంగాభవాని

గుమ్మడిదల, సెప్టెంబర్1 ప్రభాతవార్త: గతరెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోనిఅన్ని గ్రామాల చెరువులను, కుంటలను ఆదివారం మండల తహశీల్దార్ గంగా భవాని, ఎస్ఐ మహే శ్వర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. గుమ్మడిదల, అనంతారం, కానుకుంట, వీరారెడ్డిపల్లి, వీరన్నగూడెం, బొంతపల్లి, అన్నారం, దోమడుగు, మంబాపూర్, నల్లవల్లి, కొత్తవల్లి గ్రామాల్లోని అన్ని చెరువులు నిండుకుండలా ఉన్నాయని తెలిపారు. గ్రామాల్లోని అధికారులు, రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ చెరువులను, కుంటలను 24 గంటలు పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తూ కావలిసిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సాధ్యమైనంత మట్టుకు అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావద్దని, అలాగే పాడుబడిన ఇళ్లలో ఉండరాదని తెలిపారు. ప్రస్తుతం నీటి కుండలా ఉన్నా చెరువు, కుంటలపై ప్రజలకు వారి గ్రామాల్లో ఏ మాత్రం అనుమానం ఉన్నా తక్షణమే స్పందించి మండల అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా కోరారు. మరో రెండు రోజులు అతి భారీ వర్షాలు ఉన్నందున గ్రామ స్థాయిలోని అధికారులు అందుబాటులో ఉంటూ సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.

మార్కండేయ దేవాలయంలో పూజలు

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : శ్రావణ మాసం మాస శివరాత్రి సంద ర్భంగాసిద్దిపేట జిల్లా కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో ఆదివారం స్వామివారికి శ్రీరామకోటి భక్త సమాజం, వ్యవస్థాపక అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేది పండితులు మలిపెద్ది నాగేందర్, భక్తులు పాల్గొన్నారు.

గ్రామం సుభిక్షానికి మైకోడ్‌లో హోమాలు

మనూర్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: మండలంలోని మైకోడ్ గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రతి మాసంలో వచ్చే మొదటి ఆదివారం హోమాలు, యజ్ఞాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామ వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి ఆదివారం గ్రామానికి చెందిన దంపతులచే పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు. పూజా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం గ్రామానికి చెందిన పండరీ దంపతులు ఆలయంలో హోమాలు, యజ్ఞాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో భీమన్న, గంగయ్య స్వామి, శివరాజ్, సంగమేశ్వర్, రఘురాం, రేవన్న, ప